

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





మంగళవారం 28 జనవరి 2025 పేజీలు 11


### అత్యున్నత న్యాయవ్యవస్థ

# వర్గీకరణకు అనుకూలం అన్నది

## రాష్ట్రంలో వర్గీకరణను అమలు చేయడం లేదు : మంద కృష్ణ మాదిగ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన తర్వాత కూడా రాష్ట్రంలో వర్గీకరణను అమలు చేయడం లేదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఎస్ సి వర్గికరణను అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారన్నారు. వర్గీకరణను అమలు చేసేందుకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తీసుకొచ్చి, దేశంలోనే తెలంగాణ మొట్టమొదలుగా అమలు చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వర్గీకరణను అమలు చేయకుండా కాంగ్రెస్ మాల సామాజికవర్గం ప్రజాప్రతినిధులు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ను శాసిస్తున్న మాల సామాజిక వర్గం వత్తిళ్లకు తలొగ్గిన సిఎం రేవంత్ రెడ్డి వర్గీకరణను అమలు చేయడం లేదన్నారు. అందుకే హైదరాబాద్ ఫిబ్రవరి 7వ తేదీన 'లక్ష డప్పులు – వేల గొంతుల' సాంస్కృతిక కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. తాను ఎప్పటికీ కండువా మార్చనని, ఏ రాజకీయ పార్టీలో చేరను అని కృష్ణ మాదిగ స్పష్టం చేశారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజె) ఆధ్వర్యంలో సోమవారం 'లక్ష డప్పులు – వేల గొంతుల' కార్యక్రమం పై మీట్ ది ప్రెస్ నిర్వహించారు. టియుడబ్ల్యూజె అధ్యక్షులు కె.వీరహత్ అలీ, మీట్ ది ప్రెస్ కు సమన్వయ కర్తగా వ్యవహారించగా ,టియుడబ్ల్యూజె ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ..ఆర్డినెన్స్ తీసుకొచ్చి అమలు చేస్తానని, ఇప్పుడు వెనక్కి తగ్గిన సిఎం రేవంత్ రెడ్డి గత సంవత్సరం

మిగతా 2లో

# ప్రజావాణికి 164 అర్జీలు

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్న కమిషనర్ ఇలంబర్తి




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించడం పై దృ్యాష్టి సారించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి కమీషనర్ ఇలంబర్తి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి తో కలిసి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో ఆయా విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా అందుతున్నందున వాటి పరిష్కారం పై సంబంధిత అధికారులు ప్రత్యేక దృ్యాష్టి సారించి పరిష్కరించాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ సంభందించిన క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కారానికి కృ్యాషి చేయాలన్నారు అర్జీలను . ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను ఆయా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జాప్యం చేయరాదని తెలిపారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సమస్య పరిష్కరించగలిగినదైతే వెంటనే పరిష్కరించాలని, పరిష్కరించ లేనట్లైతే అందుకు గల కారణాలను ఆర్జీదారులకు వివరించాలని సూచించారు. ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 6 విన్నపాలు రాగా,సత్వర పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు పంపించడం జరిగింది. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 73 విన్నపాలు రాగా

మిగతా 2లో

# జాతీయ రహదారి 65పై ఫ్లైఓవర్ నిర్మాణం

## పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

చందానగర్,మేజర్ న్యూస్ : జాతీయ రహదారి65 పై బీహెచ్ఈఎల్ చౌరస్తా వద్ద 170 కోట్ల రూపాయల అంచనావ్యయంతో చేపడుతున్న 1.65 కీ.మీ మేర పొడవు, 6 లైన్ల బ్రిడ్జి, 6 లైన్ల సర్వీస్ రోడ్డు ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పనులను సోమవారం కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే జాతీయ రహదారి పై వాహనదారుల ట్రాఫిక్ కష్టాలు తగ్గుతాయని, పఠాన్ చెరు,మియాపూర్,లింగంపల్లి చందానగర్ వాసులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ప్రజా సౌకర్యార్థం నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణం పనులను వేగవంతం చేయాలని, అదేవిధంగా సర్వీస్ రోడ్డు వరద నీటి కాలువ నిర్మాణం పనులు కూడా త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ లక్ష్మి నారాయణ గౌడ్, రఘునాథ్ రెడ్డి ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ,జనార్దన్ రెడ్డి,నాగరాజు, ఓ వెంకటేష్ అక్బర్ ఖాన్, పోషయ్య,భవాని, అనిల్, నరేందర్ బల్లా,యూసఫ్, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, మరియు తదితరులు పాల్గొన్నారు.



## లయన్స్ క్లబ్ వనస్థలిపురం, వాసవి క్లబ్ వనస్థలిపురం, వనితా వాసవి క్లబ్ వారిచే విజయవంతమైన ప్రభాత యాత్ర

### భారీ జాతీయ జెండా ప్రదర్శన, హర్షం వ్యక్తం చేసిన కాలనీల వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌:76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ వనస్థలిపురం, వాసవి వనితా క్లబ్ వనస్థలిపురం వారి ఆధ్వర్యంలో దేశ భక్తిని పెంపొందించే సంకల్పంతో వినూత్న రీతిలో సుమారు 2500 అడుగుల పొడవు, 8 అడుగుల వెడల్పు గల జాతీయ జెండాతో వనస్థలిపురంలో నిర్వహించిన ప్రభాత యాత్ర విజయవంతమయింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వనస్థలిపురం నుండి గంపా నాగేశ్వర్‌రావు జెండా ఊపి ప్రారంభించిన ఈ ప్రభాత యాత్రలో వేలాది మంది విద్యార్ధులు,యువతీ యువకులు, పాల్గొని మూడు కిలోమీటర్ల దారి పొడవునా పురవీధులలో జెండా ఇరు వైపులా పట్టుకొని ఉత్సాహంగా పాల్గొని ఘనంగా దేశ భక్తిని ప్రదర్శించారు. ప్రభాత యాత్ర జిల్లా పరిషత్ స్కూల్ నుండి ప్రారంభమై రైతు బజార్, గవర్నమెంట్ హాస్పిటల్ మీదుగా రామాలయం నుండి జిల్లా పరిషత్ పాఠశబూలకు చేరుకుంది. దారి పోడవునా ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డుపై నిలబడి తమ హర్షధ్వానాలతో యాత్రకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న గంపా నాగేశ్వర్‌రావు, లయన్స్ క్లబ్ గవర్నర్ ఎన్ మనోహర్‌రెడ్డి, విట్టా దూరయ్య, నందకిషోర్, మల్లికార్జున్‌రావు, వాసవి క్లబ్ ప్రతినిధులు మురళీదర్‌గుప్తా, నర్సింహ్మగుప్తా, కృష్ణాదిశేషు పెంటపాటి, శివ నాగేశ్వర్‌రావు, వేణుమాధవ్, సుదర్శన్, వనిత వాసవి కల్బ్ తరపున ఉషారాణి, వై. కృష్ణకుమారి, ప్రభుత్వ పాఠశాల సిబ్బంది దుర్గాలత ఇతర సభ్యులు పాల్గొనగా ప్రముఖులు మాట్లాడుతూ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల లయన్స్ క్లబ్, వాసవి క్లబ్ ప్రతినిధులు, పాఠశాల మేనేజ్‌మెంట్ కృషి అభినందనీయమంటు కొనియాడారు.

## సూర్య దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: "సూర్య" దిన పత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ ప్రత్యేకంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్లతోకల్సి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తలారి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ బి.సి.ల కుల వృత్తులపై ప్రత్యేక కథనాలు ప్రచురించి,బి.సి.ల ఆదరణను చూరగొన్న పత్రిక "సూర్య" దినపత్రిక అని ఆయన గుర్తు చేశారు. సూర్య క్యాలండర్‌ను ఆవిష్కరించిన వారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు "సూర్య" దిన పత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ ప్రత్యేకంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్లతోకల్సి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తలారి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ బి.సి.ల కుల వృత్తులపై ప్రత్యేక కథనాలు ప్రచురించి,బి.సి.ల ఆదరణను చూరగొన్న పత్రిక "సూర్య" దినపత్రిక అని ఆయన గుర్తు చేశారు. సూర్య క్యాలండర్‌ను ఆవిష్కరించిన



వారిలో కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్,డైరెక్టర్లు,కె. మధుసూదన్‌రెడ్డి,కె. జగన్నాథ్‌రెడ్డి,ఏ.గణేష్‌రెడ్డి, బండారి శంకర్,ఓంప్రకాష్‌రెడ్డి, రఘుపాల్‌రెడ్డి,ప్రహ్లాద్‌రెడ్డి,ఆర్. వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి,మునీర్ ,వసీంతోపాటు ఏ.శివరాజ్ తదితరులు ఉన్నారు.

## అరుణ్ ఐస్ క్రీమ్స్ గోవిందపూర్ ఫెసిలిటిలో కొత్త ఉత్పత్తి మైలురాయి సాధించింది





హైదరాబాద్, మేజర్ న్యూస్ (బిజినెస్): హాట్సన్ అగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ యొక్క ఐస్ క్రీమ్స్ బ్రాండ్ అయిన అరుణ్ ఐస్ క్రీమ్స్,గోవిందపూర్ ఫెసిలిటి లో రోజుకు 1.27 లక్షల కిలోల ఐస్ క్రీమ్స్ ఉత్పత్తి చేస్తూ ఒక ముఖ్యమైన మైలురాయిని సాధించింది .పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్ను తీర్చడంలో కంపెనీ నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుంది. 2022లో స్థాపించబడిన గోవిందపూర్ ప్లాంట్ 113 ఎకరాలను విస్తరించి ఉంది. ఇది భారతదేశంలో అతిపెద్ద ఐస్ క్రీమ్ తయారీ యూనిట్గా గుర్తింపు పొందింది. ఈ ప్లాంట్ అత్యాధునిక రోబోటిక్ సాంకేతికతతో పాటు అధునాతన పరికరాల తో విభిన్న రకాల ఐస్ క్రీమ్ ఉత్పత్తులను అధిక సామర్థ్యం, ఖచ్చితత్వం నాణ్యతతో ఉత్పత్తి చేయడంలో సహాయపడతాయి. ఈ మైలురాయి ని పురస్కరించుకుని, సోమవారం గోవిందపూర్ ఫెసిలిటిలో అరుణ్ ఐస్ క్రీమ్స్ కిడ్స్ అడ్వెంచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాంను నిర్వహించింది. 2025 జనవరి 20న ప్రారంభమైన ఈ కార్యక్రమం, పిల్లలకు స్థిరత్వం ఐస్ క్రీమ్స్ తయారీపై అవగాహన కల్పించడంతోపాటు సంతోషకరమైన అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. స్థిరత్వం పట్ల తమ నిబద్ధతను కొనసాగిస్తూ, గోవిందపూర్ పరిశ్రమలో పర్యావరణహిత కార్యక్రమాలు చేపట్టబడ్డాయి. వీటిలో వర్షపు నీటి సేకరణ వ్యవస్థలు, నీటి శుద్ధి రీసైక్లింగ్ ప్రక్రియలు, అలాగే సౌరశక్తి ఆధారిత శక్తి పరిష్కారాల వినియోగం ఉన్నాయి, ఇవి కార్యకలాపాల పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి. హాట్సన్ అగ్రో ప్రోడక్ట్ లిమిటెడ్ ఛైర్మన్ పద్మశ్రీ ఆర్. జి. చంద్రమోగన్ మాట్లాడుతూ ఈ ఉత్పత్తి మైలురాయిని చేరుకోవడం, మా కార్యకలాపాల్లో అధునాతన సాంకేతికత స్థిరత్వం పట్ల మాకు ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. గోవిందపూర్ ఫ్యాక్టరీ సౌకర్యం, బాధ్యతాయుత మైన అభివృాఎద్ధి నాణ్యత హామీ పట్ల మా దృా ఎక్పథానికి ఒక సంకేతం.అలాగే గోవిందపూర్ ఫ్యాక్టరీలో కిడ్స్ అడ్వెంచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ ను నిర్వహించడం ద్వారా, మా విజయగాథను పంచుకోవడంతో పాటు యువత మనసుల్లో విలువైన అనుభవాలను సృా ఎష్టించగలిగాము. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించి, విద్య వినోదాన్ని కలిపి, పిల్లలను స్థిరత్వం ఐస్క్రీమ్ తయారీ ప్రపంచం గురించి ప్రేరేపించేందుకు మేము ఎదురు చూస్తున్నాం. అన్నారు. అరుణ్ ఐస్ క్రీమ్స్, పర్యావరణ హితమైన పద్ధతులను పాటిస్తూ అధిక నాణ్యత గల ఉత్పత్తులను అందించడంపై దృాఎష్టి సారించి, ఐస్ క్రీమ్ పరిశ్రమలో విశ్వసనీయమైన బ్రాండ్గా తన స్థానాన్ని మరింత బలపరుస్తుంది.

## సీనియర్ సంపాదకులు వినయ్‌కుమార్‌కు ఆత్మీయ సత్కారం

### ఫణిభార్గవ జయంతి వేడుకల్లో జర్నలిస్టులకు నగదు పురస్కారాలు ప్రదానం

ముషీరాబాద్, మేజర్‌న్యూస్ : కళానిలయం సాంస్కృతిక సంఘసేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్ష,కార్యదర్శులు ఏ.పుష్పలత, ఏ.సురేందర్ ఆధ్వర్యంలో యువవిద్యార్థినాయకుడు 'ఫణిభార్గవ' యాదిలో-శీర్షికన ఫణిభార్గవ 31వ జయంతి వేడుకను నిర్వహించారు. గంద్రనవీన్(వెలుగు దినపత్రిక), పి.రాధిక(ఎన్టీవీ), పి.జ్యోతి(టీవీ9)- ముగ్గురికి నగదు పురస్కారాలను ప్రదానం చేసారు.టి.క్రాంతి బికాం విద్యార్థి, అమృతశ్రీవర్షిణి సంస్థకు రూ.1116 నగదు పురస్కారాన్ని ప్రదానం చేసారు. ప్రజాశక్తి పూర్వసంపాదకులు, ఎస్వీకే కార్యదర్శి యస్ వినయ్‌కుమార్‌కు ఆత్మీయ సత్కారం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీరమణాచారి, సీనియర్ సంపాదకులు కే.రామచంద్రమూర్తి, త్యాగరాయగానసభ అధ్యక్షులు కళావీయస్‌జనార్ధనమూర్తి,రసమయి డాక్టర్ ఎంకేరాము, నేటినిజం సంపాదకులు బైసాదేవదాసు-అతిథులుగా పాల్గొన్నారు. కురుగంటి కళాక్షేత్రం నృత్యగురువు రాధిక శిష్యబృందం చే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. నృత్యగురువు తులసి శిష్యబృందం చే నృత్యాలు, వేమూరి మంజుల లలితగీతాల గానం అలరించాయి. కళానిలయం దయాకర్‌రాజు కన్వీనర్ పాల్గొన్నారు. సీనియర్ కల్చరల్ జర్నలిస్టు రాయప్రోలు వెంకటరమణ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## అత్యున్నత న్యాయవ్యవస్థ వర్గీకరణకు అనుకూలం అన్నది

**మొదటి పేజి తరువాయి :**ఆగస్టు 1వ తేదీన సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని, నాలుగు నెలల 26 రోజులు గడుస్తున్న రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వర్గీకరణను అమలు చేయడం లేదని మంద కృష్ణ ఆరోపించారు. అందరికంటే ముందే తెలంగాణలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డి వెనక్కి తగ్గారన్నారు. వర్గీకరణను చేయకుండానే ఉద్యోగ నోటీఫికేషన్లను జారీ చేస్తున్నారని, గ్రూప్ -1, 2, 3 అమలు భర్తీ చేసేందుకు రంగం సిద్ధం చేశారన్నారు. వర్గీకరణ జరగకుండానే ఇప్పటికే టీచర్ పోస్టులు భర్తీ చేశారన్నారు. ఈ మూడు మాటాలకు రేవంత్ రెడ్డి కట్టుబడి ఉంటే తాము రోడ్డు ఎక్కాల్సిన అవసరం ఉండేదికాదన్నారు. అందుకే తాము సాంస్కృతిక, వాయిద్యా ఉద్యమాన్ని చేపడుతున్నామని వివరించారు. సమాజమంతా వర్గీకరణ న్యాయమైందని, వర్గీకరణకే మద్దతు ఇస్తుందని తెలిపారు. ఎస్సి 59 కూలాలు ఉంటే, 58 కులాలు వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయన్నారు. వర్గీకరణ న్యాయమైనదే అనే విషయాన్ని అనేక కమిషన్లు , అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా వర్గీకరణకు మద్దతు ఇచ్చాయని, దేశంలో మేజారిటీ పార్టీలు వర్గీకరణకు మద్దతు ఇస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో బిఆర్ఎస్ , కాంగ్రెస్, టిడిపి ఎంఎల్ఎలు మద్దతు ఇచ్చారన్నారు. జాతీయ స్థాయిలో జెడిఎస్, ఆప్, శివసేన, లాలు ప్రసాద్ యాదవ్ పార్టీలు మద్దతు ఇచ్చాయని తెలిపారు. వర్గీకరణపై 1999లో రాష్ట్రపతి అభిప్రాయం కోరిందని, అప్పటి రాష్ట్రపతి కె.ఆర్.నారాయణన్ వర్గీకరణ అమలు చేయాలని స్పష్టం చేశారన్నారు. యుపిఏ ప్రభుత్వ హయంలో ఉషామేహ్రా కమిషన్ ఏర్పాటు చేశారని, ఉమ్మడి రాష్ట్రంలో నాలుగేళ్లు వర్గీకరణ అమలు జరిగిందని వివరించారు. వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీం తీర్పు వచ్చిన 24 గంటల్లోనే రద్దు చేయించారని, . 1999లో నోటీఫికేషన్ వర్గీకరణ అమలు చేశారని అన్నారు. ఇప్పుడు అనుకూలంగా తీర్పు వచ్చి నాలుగు నెలల 26 రోజులవుతున్నప్పటికీ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రద్దు అయిన చట్టాన్ని పునరుద్దరించాలన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటి సాంస్కృతిక ఉద్యమం చేపడుతున్నామన్నారు.వందల సంవత్సరాల క్రితమే డప్పులు ప్రజలకు సమాచారం అందవేశాయని మంద కృష్ణ మాదిగ అన్నారు. ఫిబ్రవరి 7న మాదిగల గుండె చప్పుళ్లు, కోట్లాది మంది ఆకాంక్షలు, కోట్ల గొంతుకలతో ప్రపంచంలోనే మొట్టమొదటి సాంస్కృతిక వాయిద్యా ఉద్యమానికి హైదరాబాద్ వేదిక కాబోతుందన్నారు. వర్గీకరణకు రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా అనుకూలమే అని మంద కృష్ణ మాదిగ అన్నారు. తాము గతంలో నిర్వహించిన అనేక పోరాట కార్యక్రమాలకు రేవంత్ రెడ్డి పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. సిఎం అయ్యాక అసెంబ్లీలో వర్గీకరణపై ప్రకటన చేశారన్నారు. రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక ఒక్క వ్యతిరేక ప్రకటన కూడా తాము ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ శాసించే రెండు కుటుంబాలు రేవంత్ రెడ్డికి బ్రేకులు వేశాయని తెలిపారు. ఒక మల్లు,మరోకటి వెంకట స్వామి కుటుంబం మాత్రమే బ్రేకులు వేస్తున్నాయని ఆరోపించారు. ఈ రెండు కుటుంబాలకు కాంగ్రెస్ లో మంచి పలుకుబడి ఉందన్నారు. కాంగ్రెస్ జాతీయ నేత కె.సి.వేణుగోపాల్ వర్గీకరణను అమలు చేయవద్దు అని చెప్పడంతోనే రేవంత్ రెడ్డి అమలు చేయడం లేదన్నారు. రాహుల్, మల్లికార్జున్ ఖర్గే తమ ఎన్నికల మేనిఫేస్టోలో వర్గీకరణకు అనుకూలమని ప్రకటించిన విషయాన్ని కృష్ణ మాదిగ గుర్తు చేశారు. గద్వాల్ సభలో రాహుల్ గాంధీ ప్రకటించారని, కాంగ్రెస్ జాతీయ కమిటీ ఆమోదం లేకుండానే ప్రకటించారా? అని ప్రశ్నించారు.లేఖరాసి ఊరుకున్నారమో..పద్మ అవార్డులు తనకు ప్రకటించడం పట్ల సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారన్నారు. కానీ తాము పంపించిన జాబితాలో ఎవ్వరికీ రాలేదని అన్నారని మంద కృష్ణ అన్నారు. మాల సామాజిక వర్గానికి చెందిన గద్దర్, అదేశ్రీ, గొరటి వెంకన్న లాంటి వారి పేర్లతో జాబితా పంపించారని, కేవలం లేఖరాసి ఊరుకున్నారమోనని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. పద్మ అవార్డులు ఇవ్వాల్సిన వ్యక్తుల ప్రతిభ గురించి కేంద్రానికి చెప్పి ఇప్పించాల్సిందని చెప్పారు. మాదిగ రిజర్వేషన్ పాటు సామాజిక ఉద్యమాలు నడిపిన నేపథ్యం తనకు ఉందన్నారు. ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్ లాంటి సామాజిక మార్పులు తీసుకొచ్చిన చరిత్ర తనదని మందకృష్ణ మాదిగ అన్నారు.

## ప్రజావాణికి 164 అర్జీలు

**మొదటి పేజి తరువాయి :**అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 41, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్ 8, హౌసింగ్ 4, ట్యాక్స్, ఫైనాన్స్, ల్యాండ్ అక్విజేషన్, వెటర్నరీ, యు.బి.డి విభాగాలకు మూడు చొప్పున, ఎలక్ట్రికల్ 2, శానిటేషన్, హెల్త్, ఎస్టేట్స్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 91 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 45, సికింద్రాబాద్ జోన్ లో 16, శేరిలింగంపల్లి జోన్ లో 17, చార్మినార్ జోన్ లో 6, ఎల్బీనగర్ జోన్ లో 7 ఆర్జీలు రాగా, ఖైరతాబాద్ జోన్ లో ఎలాంటి ఆర్జీలు అందలేదు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, సుభద్ర దేవి, నళిని పద్మావతి, పంకజ, గీతా రాధిక, సత్యనారాయణ, అశోక్ సామ్రాట్, రఘు ప్రసాద్, యాదగిరి రావు, అలివేలు మంగతాయారు, సి సి పి శ్రీనివాస్, సి.ఇ కోటేశ్వరరావు, యు.బి.డి డైరెక్టర్ వెంకటేశ్వర్, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, అడిషనల్ సి.సి.పి ప్రదీప్, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, విజిలెన్స్ డి.ఎస్.పి సుదర్శన్, జె.సి రెవెన్యూ మహేష్ కులకర్ణి, హౌసింగ్ ఈ ఈ లు పి.వి రమణ, రాజేశ్వర్ రావు, ఫుడ్ సేఫ్టీ అసిస్టెంట్ కంట్రోలర్ మూర్తి రాజు, డిప్యూటీ సి.ఇ.ఓ పనస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన వృక్షజీవి డా. మార్కండేయులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃగణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన తేనేటి విందుకు ఆహ్వానం మేరకు వృక్షజీవి, పర్యావరణ ప్రేమికులు, డాక్టర్ మార్కండేయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ సుధా జిష్ణుదేవ్ వర్మాజీ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిలు పాల్గొన్న సందర్భంగా డా. మార్కండేయులు ప్రముఖులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా తన సేవలను గుర్తించి తననువేడుకలకు ఆహ్వానించడం పట్ల డా. మార్కండేయులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజావాణిలో వచ్చిన ప్రజా సమస్యలపై సంబంధిత అధికారులు సత్వరమే స్పందించాలి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃజిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి ప్రజావాణిలో ప్రజలు అందజేసిన ఆర్జీలను పరిశీలించి, సత్వరమే సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులందరు స్పందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డితోకల్సి ఆర్జీదారులనుంచి దరఖాస్తులను స్వీకరిం,చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి తమ సమస్యల పరిష్కారం విషయంకోసం 1411 దరఖాస్తులు తమకు అందినట్లు ఆయన చెప్పారు. స్వీకరించిన ఆర్జీలను సంబంధిత అధికారులు సత్వరమే పరిశీలించి, వాటి ని పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలోజల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, హైదరాబాద్,సికింద్రాబాద్ డివిజన్ల ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం,జిల్లా అధికారులు జి. ఆశన్న,ఆర్. రోహిణి,పవన్ కుమార్,కోటాజీ,సుబ్రమణ్యం,ఇలియాజ్ అహ్మద్,రాజేందర్,శ్రీరామ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు
### ఆటల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం హిల్ కాలనీలోని బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్స్ రీజినల్ డైరెక్టర్ కె. శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీ మతి కల్పవల్లి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. ముఖ్య అతిథులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధార పడి ఉందని, దేశం కోసం తాము ఏదైనా సరే సాధించాలనే పట్టుదల పిల్లలలో ఇప్పటి నుండి ఉండాలని వారు సూచించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని విద్యార్థినీ, విద్యార్థులకు అనేక ఆటల పోటీలు నిర్వహించి అందులో విజేతలైన వారి ముఖ్య అతిథులు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంతో మంది చిన్నారులు తమ ప్రసంగాలు, దేశ భక్తి గీతాలు, నృత్య ప్రదర్శనల ద్వారా వీక్షకులను కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అడ్మిన్ బృందం, ఉపాధ్యాయ బృందం, సట్ స్టాఫ్, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చౌడూరి 'నవ కవిరత్నాలు'ఆవిష్కరణ




చౌడూరి నరసింహారావు 9మంది ప్రాచీన కవుల జీవితాలను, సాహితీసేవను సంక్షిప్తంగా పరిచయం చేస్తూ 'నవ కవి రత్నాలు'(జూన్2023)చిరుపుస్తకాన్ని వెలువరించారు. అశోక్‌నగర్ వెల్ఫేర్ సెంటర్‌లో ఈ పుస్తకాన్ని పరిచయం చేసారు కవి చౌడూరి .కాళిదాసు,భవభూతి, శ్రీహర్షుడు, భారవి,విశాఖదత్తుడు,భానుడు,శూద్రకుడు, బాణుడు,హర్షదేవుడు-కవులను గూర్చి పరియం ఈ పుస్తకంలో వుంది. ఈ పుస్తకం సాహితీప్రియులకు, పోటీపరీక్షల విద్యార్థులకు ఉపయుక్తమని కవి చౌడూరి పేర్కొన్నారు.-ముషీరాబాద్,మేజర్‌న్యూస్

## పని కి వెళ్లి న వ్యక్తి అదృశ్యం



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : పని కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం అయినా సంఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగద్ గిరి గుట్ట కు చెందిన ఎండీ షఫీయుద్దీన్ (43) పెయింటర్ గా పని చేస్తు జీవనం కొనసాగిస్తున్నాడు.కాగా ఎండీ షఫీయుద్దీన్ ఈ నెల 24 వ తేదీన ఉదయం పని కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లి పని ముగించుకుని తన పరిచయం వున్న వ్యక్తి అయిన హరి కిరణ్ అనే వ్యక్తి తో కలిసి పని ప్రదేశం నుంచి తీసుకు వచ్చి పంజాగుట్ట లోని హిమాలయ బుక్ స్టాల్ వద్ద దించేసి వెళ్ళాడు. అటు తర్వాత అతను ఇంటికి వెళ్ళక పోవడం తో ఎండీ షఫీయుద్దీన్ భార్య ఫర్హానా బేగం ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులకి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. అదృశ్యం అయిన వ్యక్తి గురించి ఏదైనా సమాచారం తెలిస్తే తమకు సమచారం అందించాలని ఎస్సై వేంకట కిషన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సిటీ పోలీస్ కమిషనరేట్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన జాయింట్ సి.పి. పరిమళ హనా నూతన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం బంజారాహిల్స్ రోడ్ నెం.12లోని హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనరేట్‌లోని ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నగర జాయింట్ సి.పి. పరిమళ హనా నూతన్ పాల్గొని జాతీయ జెండాను ఏగురవేశారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. కె.పుష్పారెడ్డి,అదనపు డి.సి.పి. కె.రవీందర్‌రెడ్డి,డి.ఎస్.పి. ఎం.నర్సింగ్‌రావు, ఆర్.గంగారాం, పి.ఎస్.టు సి.పి. సతీష్,ఏ.ఓ. కె.వేంకటేశ్వర్‌రెడ్డి, ఏ.డి.ఓ.శ్రీదేవి,ఎ.సి.పి. విజయభాస్కర్,డి.ఎస్పీ ఎం.సత్యనారాయణ,జె.ఏ.ఓ. ఉమాకాంత్‌తోపాటు ఈ-చాలన్ ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,పోలీసు సిబ్బంది, కమాండ్ కంట్రోల్ సెంటర్ అధికారులు, కమ్యూనికేషన్ ,మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనివాసపురం కాలనీలో ఘనంగా గణతంత్ర వేడుకలు
### మున్సిపల్ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసిన దూసరి మధు గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీనివాసపురం కాలనీలో 76వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం కాలనీ అధ్యక్షులు దూసరి మధు గౌడ్ తన సొంత ఖర్చుతో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాలనీలోని సీనియర్ సిటిజన్స్‌ను ఆయన సత్కరించి జాతీయ పండుగల సందర్భంగా వేడుకలతో పాటు సమాజ హితం కార్యక్రమాలు చేపట్టాలన్న తపనతో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు కాలనీ అధ్యక్షులు దూసరి మధుగౌడ్ తెలిపారు.

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా ఉత్తమ ఫోటోగ్రాఫర్‌గా ప్రశంసా పత్రాన్ని అందుకున్న డిపిఆర్ఓ ఫోటోగ్రాఫర్ జి. రవి యాదవ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా జిల్లా డి.పి.ఆర్.ఓ. కార్యాలయం అవుట్ సోర్సింగ్ ఫోటోగ్రాఫర్ గోపనబోయిన రవి యాదవ్ జిల్లా ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## శ్రీ గాయత్రినగర్ కాలనీలో ఘనంగా గణతంత్ర వేడుకలు
### జాతి నేతల సేవలను కొనియాడిన కాలనీ అధ్యక్షులు సూర్యనాయక్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రినగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పెద్ద ఎత్తున హాజరైన కాలనీ వాసుల సమక్షంలో కాలనీ అధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతి నేతలు దేశానికి చేసిన సేవలను కొనియాడుతు కాలనీ వాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, జనరల్ సెక్రటరీ చైతన్యరెడ్డి, జాయింట్ సెక్రటరీ గంగాధర్, ట్రెజరర్ భరద్వాజ, ఎగ్జిక్యూటివ్ సభ్యులు శ్రీ కాంత్ నాయక్, నాగేందర్, నవీన్, అడ్వైజరీ కమిటి సభ్యులు శివరామక్రిష్ణ, అన్నవరపు ప్రసాద్, జగదీశ్వర్, చెన్న బస్సయ్య, రాములు నాయక్, రామ్ నాయక్, మధు, ప్రవీణ్‌కుమార్, నర్సింహ్మనాయక్, శేషయ్య, బాలు నాయక్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు పరిరక్షణకు కృషి చేయాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సమాచార హక్కు వికాస సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 క్యాలెండర్ ను వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాధ కృష్ణారెడ్డి అధ్యక్షతన ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి రాష్ట్రాల మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, 3 న్యూస్, విశ్వంభర దినపత్రిక చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ, డాక్టర్ యార్ర మాద కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో, ప్రెస్ అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ .. అవినీతి నిర్మలనలో కొరకు సమాచార హక్కు చట్టంను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేస్తున్న వికాస సమితి కృషి అభినందనీయమని అన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మేధావులు విద్యావంతులు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు గతంలోని పాలకులు సమాచార హక్కు చట్టం స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరించారని ఆ తీరు సరైంది కాదని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..పారదర్శకత పాలన కొరకు,అవినీతి రహిత అధికారులను నియమించడం ద్వారా రేవంత్ రెడ్డి గారి నిర్ణయాలు అభినందనీయమని అన్నారు. ప్రజా పాలన నిర్వహిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం సమాచార కమిషనర్లను పారదర్శకంగా నియమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 3 న్యూస్ చానల్, విశ్వంభర చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమ పథకాలు సద్వినియోగం అయ్యేలా సమాచార కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వై హేమలత, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడుమూరి దయాకర్ రావు, వేమి

## గాంధేయవాది విశ్వసాహితీ అధినేత డా.పోతుకూచి 97వ జయంతి వేడుకలు

### 'పోతుకూచి' శతజయంతి వేడుకలను ప్రభుత్వమే నిర్వహించాలి–వక్తల డిమాండ్

ముషీరాబాద్,మేజర్న్యూస్ ః తెలుగు నేలపై తొలి ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహించిన తొలితరం సాహితీవేత్త , సాహితీభీష్మాచార్యులు, విశ్వసాహితీ సంస్థ వ్యవస్థాపకులు,శ్రీకృష్ణభగవానుని ఆరాధకుడు ,గాంధేయవాది డా.పోతుకూచి సాంబశివరావు 97వ జయంతి వేడుకలు అశోక్నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్కృతి కేంద్రంలో ఆత్మీయంగా నిర్వహించారు. 16మంది సామితీవేత్తలను ఈ సందర్భంగా ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం కవిసమ్మేళనం నిర్వహించారు. హైమవతి భీమన్న ను ఈ సందర్భంగా సత్కరించారు. పోతుకూచితో బోయిభీమన్న అనుబంధాన్ని ఆమె వివరించారు. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వరిజిస్ట్రార్ డా.టి.గౌరీశంకర్ ముఖ్యఅతిథిగా హాజరై పోతుకూచి సాహితీవైభవాన్ని వివరించారు. ఆచార్యకసిరెడ్డి వెంకటరెడ్డి, నేటినిజం పత్రిక సంపాదకుడు బైసదేవదాసు,తంగిరాల చక్రవర్తి, గోళ్లమూడి పద్మావతి,ఏబీబీఎస్ఎస్ అధ్యక్షులు ఆచార్యకడారు సత్యమూర్తి అతిథులుగా పాల్గొన్నారు.పులిగడ్డ విజయలక్ష్మి, పంకజామల్లిక్, పులివర్తికృష్ణమూర్తి ,కూరచిదంబరం తదితరులను సత్కరించారు. కవిసమ్మేళనంలో పాల్గొన్న కవులను



సత్కరించారు.గాంధేయవాది పోతుకూచి శతజయంతి వేడుకలను రాష్ట్రప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని, సాహితీవేత్తలు అంతా కలిసి ఆయన శతజయంతి వేడకలను ప్రపంచ తెలుగు మహాసభలుగా నిర్వహించుకోవాలని వక్తలు సూచించారు.పద్మపురస్కారాలను అందుకున్న ఇరు రాష్ట్రాల కవులు,కళాకారులను సాహితీవేత్తలు ఈ సందర్భంగా అభినందించారు.

## తన సొంత డబ్బుతో పవర్ బోరు మరమ్మతు చేయించిన మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని మారుతీనగర్ లో మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీశ్ గౌడ్ పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు వినతి మేరకు ఈ కాలనీలో పాడై పోయిన బోర్ ను తన సొంత డబ్బుతో ఆయన మరమత్తు చేయించారు. తాము అడిగిన వెంటనే పవర్ బోర్ ను రిపేర్ చేయించి, నీటిని అందచేసినందుకు కాలనీ వాసులు,మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ కాలనీలో మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని కోరారు. ఆయా సమస్యలను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసు కుని వెళ్ళి ఆయన సహకారంతో పరిష్కారం చేస్తానని తెలిపారు.చలికాలంలోనే మల్కాజి గిరిలో నీటి కష్టాలు ప్రారంభమైనాయని, రాబోయేది వేసవి కాలం..ఇంకా నీటి ఇక్క ట్లు ఉంటాయి..,కాలనీ వాసుల ఇబ్బందులను గుర్తించి నా సొంత డబ్బులతో బోరు మరమ్మ తు చేయించి, వాడుక నీటిని పునరుద్ధరణ చేసినట్లు ఆయన చెప్పారు. మీ కాలనీ అభివృద్ధికి, మీ సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందచేస్తానని జగదీష్ గౌడ్ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మారుతీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ శంకు, శ్రీనివాస్,హన్మంత్, గణేష్, మూర్తి,మహేష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేణుయాదవ్, సుధాకర్,సతీష్, రవీందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## లష్కర్ జిల్లా సాధన సమితికి వినతిపత్రం అందజేసిన వీధి వ్యాపారుల అధ్యక్షుడు జేమ్స్ జాన్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: పొట్టకూటి కోసం రోడ్డు మీద వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమ పట్ల ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసి అధికారులు విచక్షణ రహితంగా వ్యవహ రిస్తూ తమ వ్యాపారాలను తొలగిస్తున్నారని, మేము చేస్తున్న పోరాటానికి మదద్దు తెలపవల్సిందిగా కోరుతూ జాతీయ వీధి వ్యాపారుల సమాఖ్య సికింద్రాబాద్ శాఖ అధ్యక్షులు జేమ్స్ జాన్ సోమవారం పద్మారావు నగర్లో లష్కర్ జిల్లా సాధన సమితికి వినతిపత్రం అందజేశారు. సికింద్రాబాద్, హైదరాబాద్ నగరాలలో దాదాపు లక్ష 60 వేల మంది చిరు వ్యాపారాలు రోడ్డు మీద వ్యాపారం కొనసాగిస్తూ తమ జీవనం కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2016 సంవత్సరంలో జీహెచ్ఎంసి అధికారులు సర్వే నిర్వహించి గుర్తింపు కార్డులు కూడా జారీ చేసారని ఆయన వివరించారు. జీహెచ్ఎంసి పరిధిలోని ప్రతి సర్కిల్ లో టౌన్ వెండింగ్ కమిటీలు ఉన్నప్పటికీ వాటి సమావేశాలు నిర్వహించడం లేదని, అధికారులు ఏ మాత్రం సమాచారం లేకుంఆ తమ జీవనోపాధిని దెబ్బ తీస్తున్నారని, ఈ విషయంలో తమ పోరాటానికి లష్కర్ జిల్లా సాధన సమితి మద్దతు తెలపాలని అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ కు సమర్పించిన లేఖలో విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై రాష్ట్ర డీజీపీ జితేందర్, నగర పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్, జీహెచ్ఎంసి కమీషనర్లకు స్వయంగా కలిసి సమస్య పరిష్కరించాలని కోరుతామని పవన్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ విషయంలో సుప్రీంకోర్ట్ ఆదేశాల్ని సైతం పరిశీలన చేసి అవసరమైతే న్యాయ పోరాటం కూడా చేస్తామని వారికి పవన్ కుమార్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ యాదవ్, శైలందర్, కృష్ణ ముదిరాజ్, అశోక్, ఏసూరి మహేష్, పుశ్వంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ముక్క శ్రీనివాస్లు పాల్గొన్నారు.

## సత్కారం



పద్మశాలి మేళాకమిటీ ఆధ్వర్యంలో పద్మశాలి నేత, గ్రంథాలయ సంస్థ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొక్కుల దేవేందర్ ను ఇందిరాపార్కులో జరిగిన పద్మశాలీ సభలో ఆత్మీయంగా సత్కరించారు. –ముషీరాబాద్,మేజర్న్యూస్

## కుంభ మేళాలో గంగా స్నానం



ప్రయాగ్రాజ్లో మహా కుంభమేళాలో కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి గంగా మాతను దర్శనం చేసుకుని పుష్కర స్నానం చేసిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీజేపీ నేత బడుగు సతీష్, వై.రాజగోపాలం, జే.నరేందర్, పి.కృష్ణహరి తదితరులు. అనంతరం వీరంతా కాశీలోని శ్రీ విశ్వనాథుని సన్నిధానంలో శివయ్య దర్శనం చేసుకుని పుష్కర స్నానం ఆచరించినట్లు తెలిపారు. **వెంగళరావునగర్, మేజర్న్యూస్:**

## మధురానగర్లో ఘనంగా గణతంత్ర వేడుకలు

### బాల బాలికలకు ఆటల పోటీలు



వెంగళరావునగర్, మేజర్న్యూస్: మధురానగర్ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఆదివారం 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాలనీలోని సంక్షేమ సమితి భవనం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంక్షేమ సమితి అధ్యక్షులు ఎం.ప్రతాపరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన కమిటీ సభ్యులకు, సంక్షేమ సమితి జీవిత సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా సంక్షేమ సమితి వారు కాలనీ బాల బాలికలకు షటిల్, రన్నింగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, పెయింటింగ్, మ్యూజికల్ చైర్స్, ఫ్యాన్సీడ్రెస్, బాలికలకు స్కిప్పింగ్, రంగోలి, సీనియర్ సిటిజెన్స్కు ఫాస్ట్ వాకింగ్ పోటీలను నిర్వహించారు.




మౌలాలి హనుమాన్ నగర్ లోని 'మదర్ సా అరేబియా ఫైజుల్లాకౌరన్' లో 76 వ గణ తంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ మల్కాజిగిరి మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు హబీబుద్దీన్ ముఖ్య అతిథిగా హజరై జాతీయ జెండాను ఎగుర వేసి, గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మదర్ సా అరేబియా ఫైజుల్లా కౌరన్ ప్రెసిడెంట్ ముంతాజ్ ఖాన్, మహ్మద్ షౌకత్, మహ్మద్ అజీముద్దీన్, మహ్మద్ షరీఫ్,బాబు, అక్బర్ బాషా, అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

–(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)

# మల్కాజిగిరిలో 'ఇంటింటి సర్వే' పకడ్బందీగా చేపట్టాలి

### -పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలి : కార్పొరేటర్ శ్రవణ్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు ఇకనైనా మల్కాజిగిరి లో ఇంటింటి సర్వే పకడ్బందీగా చేపట్టి, అర్హులైన పేదలు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్ కోరారు. సోమవారం ఆయన మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో డీసీ జి.రాజు అధ్యక్షతన జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి హజరై ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీల హామీలు అమలులో భాగంగా, ఇకనైనా ప్రభుత్వం పేదలకు ఇస్తామన్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాల కోసం మల్కాజిగిరిలో అనేక మంది పేదలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.గత ఏడాది ప్రజాపాలన కార్యక్రమం లో అనేకమంది పేదలు ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నార న్నారు. నేటికీ వారిలో చాలామందికి ఉచిత కరెంటు, రూ 500 లకు గ్యాస్ సిలిండర్ రావట్లేదన్నా రు. రేషన్ కార్డులు, ఇందిర మ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్పటికి లబ్ధిదారులు గుర్తిం పు కోసం చేపట్టే ఇంటింటీ సర్వే ఎక్కడా జరగలేదన్నారు. ఇకనైనా ఇంటింటి సర్వే పూర్తి చేసి, దరఖాస్తు చేసుకున్న పేద లకు ఇళ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. అదే విధంగా మల్కాజిగిరి డివిజన్ లో దోమల బెడద ఎక్కువగా ఉందని, ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ శ్రవణ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులతో పాటు, బీజేపీ సీనియర్ నాయకులు రవి, మధు, నరేష్, రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో మాదిగ బంధువుల సమావేశం




నాచారం, మేజర్‌న్యూస్ : నాచారంలో మాదిగ బంధువుల సమావేశం నిర్వహించారు. 30 ఏండ్ల ఎంఆర్‌పిఎస్ పోరాటానికి వేదికగా ఫిబ్రవరి 7న జరిగే లక్షల డప్పుల వేల గొంతుకల భారీ సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయ డానికి సహకారంగా ఫిబ్రవరి 3వ తేదిన నాచారంలో ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా సబ్బండ కులాల సహకారసభను నిర్వహించడం జరుగుతుంది. ఈ యొక్క సభకు ముఖ్య అతిధిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు.

# నిజాం కళాశాలలో శ్యామ్ బెనగల్‌కు నివాళులు

### - హాజరైన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం .కుమార్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ప్రముఖ సినిమా దర్శకులు శ్యాం బెనగల్ కు నిజాం కళాశాలలో సోమవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఓయూ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఎం. కుమార్, శ్యామ్ బెనగల్ సతీమని నీరా శ్యామ్, కూతురు పియా, సినీ నటులు శంకర్ మేల్కోటే, ప్రొఫెసర్ రమా మేల్కోటే, ప్రముఖ దర్శకులు బి నర్సింగరావు, లలితా రాందాస్, బిఎస్ ప్రకాష్ ,ఉదయ్ సింహా, శ్యామ్ బెనగల్ కుటుంబ సభ్యులు, నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏవీ రాజశేఖర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. ఉపేందర్ రెడ్డి హాజరై శ్యామ్ బెనగల్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. సామాజిక స్పృహతో శ్యామ్ బెనగల్ నిర్మించిన సినిమాలు సమాజంలో ఎంతో ప్రభావితం చూపాయని కొనియాడారు. అరుదైన భారతీయ సినీ దర్శకుల్లో ఆయన ఒకరు అని పేర్కొన్నారు. ఓయూ వైస్ ఛాన్స్ లర్ ఎం. కుమార్ మాట్లాడుతూ .. భారతదేశంలో ఒక గొప్ప దర్శకుడు అయిన శ్యామ్ బెనగల్ ఓయూ పూర్వ విద్యార్థి కావడం ఓయుకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. శ్యామ్ బెనగల్ స్ఫూర్తితో విద్యార్థులు ఆలోచించాలని కోరారు. ప్రముఖ దర్శకులు బి. నర్సింగరావు మాట్లాడుతూ.. శ్యామ్ బెనగల్ తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏవీ రాజశేఖర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. ఉపేందర్ రెడ్డి ,అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్ రేణుక, క్లస్టర్ కాలేజీ ల కోఆర్డినేటర్ డాక్టర్ రాధిక, ఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ హారతి, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ డాక్టర్ పాండయ్య, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ కవితా షిండే తదితరులు పాల్గొన్నారు.

# ఇంకాన్ అవార్డ్స్ ప్రదానం




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్స్ వ్యవస్థాపకులు విక్కీ మాస్టర్ ఆధ్వర్యం లో రతన్ టాటా సంస్మరణలో రిపబ్లిక్ డే ను పురస్కరించి ఐకాన్ అవార్డ్స్ త్యాగరాయ గాన సభలో ప్రధానం చేశారు.బూర్గుల మధు సూధన్ సమాజ సేవకుడు సామ్రాట్ అతిధులుగా హాజరయ్యారు.సాయి సుప్రీతి శ్రీవల్లి సుదేష్ణ ల సంప్రదాయ నాట్యాలు అలారించాయి.
వల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దత్తు త్రినాద్ బాబు (రక్షణ శాఖ ) లకు ఐకాన్ అవార్డ్స్ ప్రధానం చేశారు.

# ఆలయ అభివృద్ధికి దాతల సహకారం అవసరం : ఈవో లావణ్య




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థాన ప్రాంగణంలో నవగ్రహ మంటపం నుండి దుర్గామాత ఆలయం వరకు భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో చేపట్టిన టీన్ షెడ్డు నిర్మాణం పూర్తి చేసుకొని సోమవారం దాతలు ఈవో ఎం లావణ్య సమక్షంలో ఆలయానికి అంకితం చేశారు. దాతలు రాజులపాటి శ్రీనివాస్,దంటపల్లి వెంకట్ రెడ్డి,ఉష, గుజ్జ జైవీర్ రెడ్డి, వాణి ,బొల్లంపల్లి విశాల మనోహర్,
పానెం శ్రీనివాస్ గౌడ్ ,కృష్ణవేణి, బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్,శ్రీలత గోపు క్రిష్ణ ,ప్రదీప్,నివేదితలచే ఉదయం 10:30 ని" వేద పండితుల మంత్రోచ్చారణలతో దాతలచే ప్రారంభోత్సవ పూజలు నిర్వహించారు.ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు దేవస్థానము తరపున ఈవో లావణ్య ధన్యవాదాలు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ ధర్మకర్తలు,ఆలయ అర్చకులు వేదపండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

### దళిత క్రైస్తవ ఐక్యవేదిక నేతల డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హెబ్రోన్ చర్చిలో అవినీతి, అంతర్గత గొడవలకు కారణం అవుతున్న మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావును కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని దళిత క్రైస్తవ ఐక్యవేదిక నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రిస్టియన్ నేతలు రెవరెండ్ షావులా జోసెఫ్ , ఆర్ మోజస్, స్టీఫెన్ సన్, సునీల్, థామస్, జేడీ వెస్లీలతో కలిసి బిషప్ భాస్కర్ మలకాల మాట్లాడారు. 1957 లో గోల్కొండ ప్రాంతంలో భక్తసింగ్ హెబ్రోన్ చర్చ్ ను స్థాపించాలని అన్నారు. దీని పరిధిలో ప్రపంచలో 20,000 చర్చిలు, వేల కోట్ల ఆస్తులు తెలిపారు. ప్రస్తుతం చర్చ్ లోకి మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు చొరబడి క్రైస్తవ సోదరుల మధ్య గొడవలకు కారణం అవుతున్నాడని తెలిపారు. ఈనెల 21న రాజేశ్వరరావు చర్చిలోకి ప్రవేశించి చర్చికి చెందిన వీరాచారిని బయటకు గెంటేసాడు అని తెలిపారు. తనకు రాజకీయ పలుకుబడి ఉన్నందున తనను ఏమీ చేయలేరని ట్రస్ట్, సొసైటీ సభ్యులను బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. గత మూడు నెలలుగా సోదరులు సమర్పిస్తున్న కానుకలు చర్చికి అందటం లేదని వాపోయారు. కనుక క్రైస్తవుల హెబ్రోన్ చర్చ్ విషయంలో రాజేశ్వరరావు ఆగడాలను అరికట్టాలని వారు కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా దళిత క్రైస్తవ ఐక్యవేదిక పోస్టర్ ను ఆవిష్కరించారు.

# సమరయోధుల విగ్రహాల ముందు ఫ్లెక్సీలను తొలగించండి..

### జీహెచ్ఎంసి డి.సి.ని కలసి వినతి పత్రం సమర్పించిన సాయి ప్రసాద్ గౌడ్

సీతాఫలమండి, మేజర్ న్యూస్: వారాసిగూడా చౌరస్తాలో స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరియు నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో వీరి విగ్రహాల ముందు పలు పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం మూలంగా ఈ విగ్రహాలు కనిపించక వారికి అవమానం కలిగేలా ఉన్నాయని బౌద్ధనగర్ బీజేపీ అధ్యక్షుడు సాయి ప్రసాద్ గౌడ్ తెలిపారు. వ్యక్తిగత ఫోటోలతో ఏర్పాటు చేసే అన్ని పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు విగ్రహాల ముందు ఏర్పాటు చేసిన వెంటనే తొలగించవలసిందిగా సాయి ప్రసాద్ గౌడ్ సికింద్రాబాద్ డిప్యూటీ కమీషనర్ సుభాష్ రావుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం పార్టీగుట్ట న్యూ అశోక్ సేవా సంఘం కమ్యూనిటీ హాల్‌కి డ్రైనేజీ లైన్‌ను వేయవలసిందిగా మరియు అంబర్ నగర్ బస్తీలో తాగునీరు కలుషితం మూలంగా తవ్విన రహదారులను వెంటనే సీసీ తో రోడ్లు నిర్మించాలని డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సాయి ప్రసాద్ గౌడ్ విన్నవించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు, మనీ, ఉపేంద్ర బాబు పాల్గొన్నారు.



# భవన నిర్మాణంలో భూకంపాలను తట్టుకునే పరిజ్ఞానం

## ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న ఎన్ఐటీ పూర్వ డీన్ ప్రొఫెసర్ కట్టా వెంకటరమణ





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి : భూకంపాలను తట్టుకునేలా భవనాలను రూపొందించేందుకు అత్యాధునిక పరిజ్ఞానం, వినూత్న పద్ధతులు అందుబాటులో ఉన్నాయని ఎన్ఐటీ సూరత్కల్ మాజీ డీన్ (విద్య) ప్రొఫెసర్ కట్టా వెంకటరమణ చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ భూకంప శాస్త్రం గత భూకంపాల నుంచి నేర్చుకోవడం అనే అంశంపై సోమవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. భూకంప నిరోధక భవన నిర్మాణ డిజైన్ కోసం బేస్ ఐసోలేషన్ టెక్నిక్, బ్రేసింగ్ సిస్టం వంటి పలు వినూత్న పద్ధతులు ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఎయిర్ బ్యాగ్ విధానంలో, భూకంపం వచ్చినప్పుడు భవనం కొద్దిగా పైకి లేచి, ప్రకంపనలు తగ్గిపోగానే యథాతథ స్థితికి వచ్చే అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కూడా అందుబాటులో ఉందన్నారు. భూకంపాలు సహజంగా టెక్టోనిక్ ప్లేట్లు ఢీకొనడం వల్ల సంభవిస్తాయని, సీస్మోగ్రాఫ్ ద్వారా దాని తీవ్రతను కొలుస్తారని చెప్పారు. భూకంప సంఘటనలకు వ్యతిరేకంగా భద్రత, స్థితిస్థాపకతను పెంచడానికి అనుగుణంగా నిర్మాణాలను రూపొందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, నిర్మాణ పద్ధతులు ప్రపంచ వ్యాప్తంగా గణనీయంగా అభివృద్ధి చెందాయని, అయితే అనేక భూకంప ప్రయోగాలు ఖరీదైనవి కావడంతో, అవి సంభవించినప్పుడు వివిధ దేశాల నిపుణులు క్షేత్ర ప్రయోగాల ద్వారా నష్టాన్ని అధ్యయనం చేయడమే గాక, డిజైన్ లోపాలను గుర్తించి, మెరుగైన ఇంజనీరింగ్ పద్ధతులను రూపొందిస్తారని వివరించారు. కుప్పకూలిపోకుండా ఊగగల, శక్తిని గ్రహించగల నిర్మాణాలను రూపొందించడం చాలా అవసరమని డాక్టర్ కట్టా స్పష్టీకరించారు. వంగే గుణము, ఉపబలం సూత్రాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా, ప్రకృతి శక్తులను తట్టుకునే భవనాలను మనం సృష్టించవచ్చని, అందులో నివాసం ఉండేవారికి తగిన భద్రత కల్పించవచ్చని అన్నారు. కాన్పూర్ ఐఐటీ వెబ్ సైట్, నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ ఫర్ ఎర్త్ క్వేక్ ఇంజనీరింగ్ (ఎన్ఐసీఈఈ) వంటి వాటిని తరచూ సంప్రదించడం ద్వారా పలు ప్రాజెక్టులు, పరిశోధనలు చేపట్టే వీలుందంటూ ప్రొఫెసర్ వెంకటరమణ విద్యార్థులను ప్రోత్సహించారు. వారడిగిన పలు ప్రశ్నలకు జవాబులిచ్చారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ చేపూరి అఖిలేష్ అతిథిని విద్యార్థులకు పరిచయం చేసి, ఆయన విలువైన సమయాన్ని కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రెండవ ఏఎన్ఎంల పోస్టుల సంఖ్యను పెంచాల్సిందే

**● 18 సంవత్సరాలు పని చేయించుకుని వట్టి చేతులతో పంపిస్తారా ● రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాల్సిందే !**
**● ఏఎన్ఎంల ధర్నాలో సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి డిమాండ్**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఫిమేల్) పరీక్ష నోటిఫికేషన్ కు సంబంధించి కచ్చితంగా పోస్టుల సంఖ్యను పెంచాల్సిందేనని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోస్టులను పెంచడంతోపాటు పరీక్షకు అర్హతలేని వారికి 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ తోపాటు , 100% గ్రాస్ శాలరీ ఇవ్వాలని రెండవ ఏఎన్ఎం లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కమీషనర్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాకు దిగారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రెండు దశాబ్దాలుగా వీరితో పని చేయించుకున్న ప్రభుత్వాలు చివరకు రిటైర్మెంట్ సమయంలో వట్టి చేతులతో ఇంటికి పంపించడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన ఉద్ఘాటించారు. నూతన ఆర్థిక విధానాలతో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వంటి పేర్లతో ఉద్యోగాలను సృష్టి అరకోరా జీతాలు ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఉద్యోగాన్ని వదులుకోలేక మరొకవైపు చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించుకోలేక కాంట్రాక్ట్ ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రత్యక్ష నరకాన్ని అనుభవిస్తున్నారని ఆయన ఆరోపించారు. 2021 వ సంవత్సరంలో పిఆర్సి అమలులోకి వస్తే ఇప్పటివరకు పిఆర్సి బకాయిలు చెల్లించకపోవడం అధికారుల లోపమేనన్నారు. గత ప్రభుత్వ కాలంలో రెండవ ఏఎన్ఎంలు తమను బేషరత్ గా రెగ్యులర్ చేయాలని పోరాటం చేశారని, అది సాధ్యం కాదని అప్పటి ప్రభుత్వం తేల్చి చెప్పిన కారణంగా కనీసం 100% గ్రాస్ శాలరీ నైన ఇవ్వాలని తాము కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ తర్వాత కార్మిక నాయకులతో జరిగిన చర్చల్లో భాగంగా గ్రాస్ శాలరీ అమలు తీరుకొరకు త్రిషభ్య కమిటీని వేశారని, కానీ ఇంతవరకు దాన్ని అమలు చేయకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. ఇప్పటి ప్రజా ప్రభుత్వమైనా స్పందించి వీలైనంత త్వరగా సెకండ్ ఏఎన్ఎం లకు 100% గ్రాస్ శాలరీని ఇవ్వాలని ఆయన కోరారు. కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సాగే ఏ పోరాటానికైనా సిపిఐ మద్దతిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్ , ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జక్కుల పద్మ, బోయిని శ్యామల, ఉపాధ్యక్షులు పి .జయమ్మ, శీలం నాగ శేషమ్మ, సుమతి, గోపక్క, రాణి, సంధ్యా రాణి, సరోజిని, సహాయ కార్యదర్శిలు తన్వీరు సుల్తానా , రత్నకుమారి , రజిత, రాజేశ్వరి, స్కైలాబ్ రాణి, కృష్ణవేణి , లతా, పార్వతి, రాష్ట్ర నాయకురాలు గుణవతి, స్వరాజ్య లక్ష్మి, గిరిజా రెడ్డి ,దేవయాని, హుస్సేన్ భీ, తదితరులు పాల్గొన్నారు.

# తేదేపా ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: భారత 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం రోజున చిలకలగూడాలోని గాంధీ చౌక్లో తేదేపా సీతాఫలమండి డివిజన్ అధ్యక్షుడు జి.వి. కృష్ణ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా సికింద్రాబాద్ ఇంచార్జ వల్లారపు శ్రీనివాస్ విచ్చేసి జాతీయ జెండాని ఆవిష్కరించారు. అనంతరం వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలోని యువత ముందుకు రావాలని, అభివృద్ధి చెందుతున్న భారతదేశం యొక్క ఖ్యాతిని మరింత ఇనుమడింప చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పరిటాల విజయకుమార్, పిట్ల శంకర్ ముదిరాజ్, ప్రకాష్, చిరంజీవి రాజు, శశిరేఖ, రాహుల్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# హరిపురి కాలనీలో సొంత నిధులతో బోర్ వేయించిన చిలుక మధుర ఉపేందర్ రెడ్డి



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : మహేశ్వరం నియోజకవర్గం, ఆర్కే పురం డివిజన్ పరిధిలోని హరి పురి కాలనీలో నీటి సమస్య ఉండడంతో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి కాలనీ మహిళా సంఘం భవనంలో తన సొంత నిధులతో బోర్ వేయించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు కిచ్చేన్న గారి లక్ష్మారెడ్డి, టిపిసిసి ప్రతినిధి దేప భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణమూర్తి, కాలనీ వాసులు నోముల మురళీ, శ్రీనివాస్ రావ్, ప్రభాకర్ రెడ్డి, వెంకటేష్ గుప్తా, యాది రెడ్డి, యాదగిరి, వేమా రెడ్డి, అనిల్, శేఖర్ ముదిరాజ్, సురేందర్, వంశీ, మహిళా అద్యక్షురాలు సుకన్య, వాణి, లక్ష్మీ, మారం సుజాత రెడ్డి, హేమ రెడ్డి, అనిత, జి.పద్మజ, వనజ తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతుల ప్రదానం



హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురునానక్ స్కూల్ లో నిర్వహించిన వివిద పోటీల విజేతలకు కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామానుగౌడ్ సోమవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విజేతలను ఆమె అభినందిచారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సుందరి, యాజమాన్యం , స్టూడెంట్స్ పాల్గొన్నారు

## పోకూరి కాశీపత్యవధానులు 133వ జయంతి వేడుకలు




ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః గ ద్వాల సంస్థాన మాజీ ఆస్థానకవి కవిసింహ కాశీపత్యవధానుల 133వ జయంతి ఘనంగా నిర్వహించారు. 'కవిసింహ ఉత్సవ కమిటి' , కవిసింహ పోకూరి కాశీపత్యవదానుల సాహిత్యపీఠం ఆధ్వర్యంలో తెలుగు విశ్వవిద్యాలయంలో ఈ వేడుకలు జరిగాయి. కవిసింహ పోకూరి కాశీపత్యవధానుల వారి పురస్కార గ్రహీతలు వీరే– 1.డా.రాధాశ్రీ,2.చింతా రామకృష్ణారావు,3,నూతలపాటి వెంకటరత్నశర్మ. వీరిని సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించి ప్రశంసించారు. పోకూరి కాశీపతి రచించిన 'శ్రీశౌరశైశవలీల' దశాక్షరీయ గ్రంథావిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డా.జీ. చంద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.,వేముల గౌరీశంకరరావు,,బిట్టు వెంకటేశ్వర్లు, పి.సత్యారెడ్డి, పున్నాకృష్ణమూర్తి, కాశీపతి మనుమడు ముంజుంపల్లి శ్రీనివాసరావు అతిథులుగా పాల్గొన్నారు. గ్రంథ సంపాదకులు–గార్లపాటి గురుబ్రహ్మాచార్యులు ,పులుకూరి చంద్రప్రకాశరావు, డాక్టర్ కొల్లోజు కనకాచారి, కొండేపి శ్రీ వెంకట గణేష్బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పద్యకవిసమ్మేళనం సమ్మోహనంగా జరిగింది.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.సోమవారం చందానగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీసీ మోహన్ రెడ్డి,కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ పిర్యాదులు స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరువుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ కెవిఎస్ రాజు, డీఈఈలు శ్రీ దేవి, దుర్గాప్రసాద్, ఏఈఈలు ప్రశాంత్, ప్రతాప్, ప్రశాంత్, ఏ ఏంఓ హెచ్ రవి, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణి మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ గౌడ్, రఘునాథ్ రెడ్డి ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ,జనార్దన్ రెడ్డి,నాగరాజు, ఓ వెంకటేష్ అక్బర్ ఖాన్, పోషయ్య,భవాని, అనిల్, నరేందర్ బల్లా,యూసఫ్, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ కమిటీలు, నామినేటెడ్, పార్టీ పదవుల్లో హైదరాబాద్ కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలి : వులిపాటి రాజేశ్ కుమార్

చార్మినార్ మేజర్ న్యూస్: త్వరలో నియమించనున్న నామినేటెడ్, పార్టీ పదవులలో హైదరాబాద్ పార్లమెంట్ లోని 7 నియోజకవర్గాల లోని కాంగ్రెస్ నాయకులకు సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను బహదూర్పుర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. గాంధీ భవన్ లో మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి ఈ మేరకు ఆయన ఓ వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా ఇందిరమ్మ కమిటీలు నియమించడం జరిగినది అని కానీ హైదరాబాద్ లో ఇంకా ఈ ప్రక్రియ చేప్పట్టలేదు అని గుర్తుచేశారు, త్వరలో ఈ కమిటీ ఏర్పాటు అయితే అటు పార్టీ కి ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులు, మిగితా పథకాలకు అర్హులు కు మేలు జరుగుతాయి అని అలాగే తొందర్లో నియమించబడుతున్న నామినేటెడ్ మరియు పార్టీ పదవుల్లో హైదరాబాద్ పార్లమెంట్ లోని 7 నియోజకవర్గాలలో పార్టీ కోసం పని చేసిన నాయకులకు తగిన స్థానం కల్పించాలని వులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. అయితే దీనిపై మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ ఇంచార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ తో చర్చించి త్వరలో పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తారు అని హామీ ఇచ్చారని వులిపాటి రాజేశ్ కుమార్ వెల్లడించారు.

### ఇందిరమ్మ కమిటీలు, నామినేటెడ్, పార్టీ పదవుల్లో హైదరాబాద్ కాంగ్రెస్ నాయకులకు అవకాశం కల్పించాలి : వులిపాటి రాజేశ్ కుమార్



చార్మినార్ మేజర్ న్యూస్: త్వరలో నియమించనున్న నామినేటెడ్, పార్టీ పదవులలో హైదరాబాద్ పార్లమెంట్ లోని 7 నియోజకవర్గాల లోని కాంగ్రెస్ నాయకులకు సముచిత స్థానం కల్పించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను బహదూర్పుర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. గాంధీ భవన్ లో మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి ఈ మేరకు ఆయన ఓ వినతిపత్రం అందజేశారు. ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా ఇందిరమ్మ కమిటీలు నియమించడం జరిగినది అని కానీ హైదరాబాద్ లో ఇంకా ఈ ప్రక్రియ చేప్పట్టలేదు అని గుర్తుచేశారు, త్వరలో ఈ కమిటీ ఏర్పాటు అయితే అటు పార్టీ కి ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లులు, మిగితా పథకాలకు అర్హులు కు మేలు జరుగుతాయి అని అలాగే తొందర్లో నియమించబడుతున్న నామినేటెడ్ మరియు పార్టీ పదవుల్లో హైదరాబాద్ పార్లమెంట్ లోని 7 నియోజకవర్గాలలో పార్టీ కోసం పని చేసిన నాయకులకు తగిన స్థానం కల్పించాలని వులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. అయితే దీనిపై మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ ఇంచార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ తో చర్చించి త్వరలో పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తారు అని హామీ ఇచ్చారని వులిపాటి రాజేశ్ కుమార్ వెల్లడించారు.

# భక్తి గీతాల పోటీలు – విజేతలకు బహుమతుల పంపిణీ

## భావన శ్రీనివాస్ సేవలను కొనియాడిన అధ్యాపకులు




వ న స్థ లి పు ర ం,వే ౦ జ ర్ న్యా స్ఃజాగృతి అభ్యుదయ సంఘం ఆద్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవమును పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విధ్యార్దులు దేశ భక్తి గీతాలాపన పోటీలు నిర్వహించి విజేతలు హారిక, శివాని, శృతి, మహాలక్ష్మి, సిద్దిక్షలకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దినేష్ మాట్లాడుతూ ఈ పోటీలతో బాల్య దశలోనే విధ్యార్దుల్లో దేశభక్తి భావన పెరుగుతుందని, బాధ్యతాయుతమైన భారతీయులుగా ఎదగడానికి ఈ పోటీలు దోహదపడతాయన్నారు. ఈ పోటీలను నిర్వహించడానికి తమ పాఠశాలను ఎంచుకోవడం సంతోషంగా ఉందంటూ జాగృతి చైర్మన్ భావన శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పోటీల విజేతలతో పాటు పాల్గొన్న ప్తరి ఒక్కరికి, ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు భావన శ్రీనివాస్ పర్యావరణ హిత బట్ట సంచులు, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యెందూరి సుదర్శన్, రెడ్డి వరప్రసాద్, ఓబులేష్ యాదవ్, కామేశ్వర్‌రావు, గోపాల్ దాస్ రాము, రెండు పాఠశాలల నుండి రాధాక్రిష్ణారెడ్డి, త్రిపుర సుందరి, చంద్రశేఖర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుందాం

## ఆరోగ్యాలను కాపాడుకుందాం

### శ్రీ గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు సేనావత్ సూర్య నాయక్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర క్లినిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. శ్రీ గాయత్రినగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్ పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకొని కాలనీ వాసుల సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు. ముందుగా కాలనీల వాసులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సూర్య నాయక్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని, కాలనీల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శివారు ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ఇలాంటి ఉచిత వైద్య విబిరాలు మరిన్ని నిర్వహించాలని సూర్య కోరారు. ఈకార్యక్రమంలో డాక్టర్ సురేష్‌కుమార్‌రెడ్డి, వంశీరెడ్డి, రామకోటి నాయక్, రాములునాయక్, కేతావత్ హన్మానాయక్, లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# భాష్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

## ఆకట్టుకున్న విధ్యార్దుల సాంస్కృతిక ప్రదర్శనలు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని భాష్యం విద్యా సంస్థలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనురాగ్ యూనివర్శిటీ ఇంగ్లీష్ మీడియం విభాగం హెచ్‌ఓడి డా. అనంత లక్ష్మి పాల్గని దేశ భవితను నిర్దేశించే విధ్యార్దులు ఆధ్యాపకులు చూపించిన మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఆటలు, పోటీ పరీక్షలతో పాటు విద్యా సంవత్సరంలో పరీక్షలలో ప్రతిభ కనబర్చిన విధ్యార్దులకు భాష్యం హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ మతి సుజాత, లిటిల్ ఛామ్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీ మతి హేమంతలక్ష్మిలు ముఖ్య అతిధి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం విధ్యార్దుల ఉపన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి.

### మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేసిన గద్దె విజయ్‌నేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీ కొటక్ మహేంద్ర బ్యాంక్ ఎదురుగా టీడిపి డివిజన్ అద్యక్షులు, మాల్కాజ్‌గిరి పార్లమెంట్ అడ్ హాక్ కమిటి సభ్యుడు గద్దె విజయ్‌నేత ఆధ్వర్యలలో రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విశేషంగా హాజరైన కార్మికులు, కాలనీ వాసులు, టీడిపి కార్యకర్తల మధ్య జాతీయ జెండాను ఆవిష్కరిచిన అనంతరం గద్దె విజయ్‌నేత పారిశుద్య కార్మికులకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షైన్ భై, సుల్తాన్, మహేష్, పవన్, శ్రీను, గణేష్, మల్లేష్, సాయి, మాధవరావు, ఆంజనేయులు, భాగ్యలక్ష్మి, మధుర తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతులపై తక్షణ చర్యలు తీసుకోవాలి : జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. జోనల్ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ ,ఎలక్ట్రికల్, యూబీడీ, వెటర్నరీ, సానిటేషన్ విభాగాల అధికారులతో కలిసి జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి ప్రజావాణిలో అందుబాటులో ఉండి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జోనల్ కార్యాలయంలో పలు సమస్యలపై ప్రజల నుంచి 7 వినతులు రాగా...జోన్ వ్యాప్తంగా పలు విభాగాలకు సంబంధించి మొత్తం 17 వినతులు అందాయి. అందులో కొన్నింటిని తక్షణమే పరిష్కరించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకునేందుకు ప్రజావాణి అత్యంత కీలకమైన వేదికన్నారు. ప్రజావాణి సందర్భంగా వారి నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయిలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాటి పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించవద్దని స్పష్టం చేసారు. ప్రతి వినతిని విధిగా సర్కిళ్లలో రికార్డులలో నమోదు చేయాలని, నిర్దిష్ట సమయంలో పరిష్కరించి ప్రజలకు సమాచారం అందించాలని జోనల్ కమీషనర్ ఉపేందర్రెడ్డి సూచించారు. ప్రతి సోమవారం సర్కిళ్లలో డీసీ సహా ఆయా విభాగాల అధికారులు విధిగా ప్రజావాణిలో అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ శంకర్, ఈఈ మల్లిఖార్జున్, డీడీ శ్రీనివాస్, విల్సన్, సిటీ ప్లానర్ శ్యామ్, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉద్యోగ వయోపరిమితి పెంపుదల ఆలోచనను విరమించుకోవాలి

## నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా..

## కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచితంగా వ్యవహరిస్తే ఉద్యమిస్తాం: ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

హైదరాబాద్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వయోపరిమితిని పెంచే ప్రతిపాదనకు ప్రయత్నాలు చేస్తున్నదని, ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవార హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఖండించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉద్యోగుల వయోపరిమితి వయస్సు పెంచాలనే ప్రతిపాదన వల్ల రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు తీవ్రమైన అన్యాయం జరుగుతందన్నారు. గతంలో 58 సంవత్సరాలుగా ఉన్న రిటైర్మెంట్ వయస్సును 61 సంవత్సరాలకు పెంచారని, ఉద్యోగుల పదవి విరమణ వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందనే కారణంతో రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ఇప్పుడు రిటైర్మెంట్ వయస్సు పెంచాలనే ప్రతిపాదన సరికాదన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే ప్రధాన ధ్యేయమని ప్రచారం చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, మరో వైపు నిరుద్యోగులను మోసం చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో సుమారు 45 లక్షల మంది నిరుద్యోగ యువత ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. రిటైర్మెంట్ అయిన ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్లు వేసి రిక్రూట్మెంట్ చేపట్టాలనీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ




చేస్తామని చెప్పి,పూర్తి స్థాయిలో భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఉద్యోగాల కల్పన చేయకుండా పాలకులు యువత శక్తి సామర్థ్యాలను నీరుగారుస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవేళ ఉద్యోగ వయోపరిమితి వయస్సును పెంచాలనే కుట్ర చేస్తే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ, మజీద్, కళ్యాణ్, అనీల్, అరుణ్ పాల్గొన్నారు.

# 'సురభి వారధి ఫౌండేషన్' ఆధ్వర్యంలో వీల్ చైర్స్ పంపిణీ




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సీఫెల్ కాలనీలో సురభి వారధి ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో, వారి కార్యాలయంలో ఆదివారం సాయంత్రం 10 మంది ఫ్లోర్ వాకర్స్ కు వీల్ చైర్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గణతంత్ర దినోత్సవం సందర్భంగా పేదలకు ఉపయోగ పడే ఏదైనా ఓ మంచి కార్యక్రమం చేయాలని తాము తలపెట్టామ న్నారు. ఇందులో భాగంగానే సురభి వారధి ఫౌండేషన్ నేతృత్వంలో ఈ సేవా కార్యక్రమా న్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమానికి దాత నానక్ రామ్ గూడ కు చెందిన స్పర్శ అస్పిస్ హాస్పిటల్స్ వారు రూ 40,000 ఆర్థిక సహాయం అందచేశారని చెప్పారు. ఇందులో వాకర్స్ కు, ఫ్లోర్ వాకర్స్ 10 మందికి (ఒక్కొక్కటి రూ.4,000 వేలు ఖరీదు చేసే) వీల్ చైర్స్ పంపిణీ చేశామని, తమకు సహకరించిన దాతకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవే సురభి వారధి ఫౌండేషన్ ధ్యేయమని, గత కొన్ని సంవత్సరాలుగా తాము చేసే సేవా కార్యక్రమలకు తమ సొంత డబ్బులతో పాటుగా, పలువురు దాతలు ఆర్థిక సహాయం అందచేస్తుంటారని చెప్పారు. తమకు దాతల నుంచి వివిధ రూపాలుగా అందుతున్న విరాళాలను పేదలకు ఉపయో గ పడే విధంగా ఖర్చు చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రధానంగా దుస్తులు,మందులు, పుస్తకాలు పంపిణీ, కిరాణా సామాగ్రి, అనాధ ఆశ్రమాల పిల్లలకు, పెద్దల భోజనానికి, వారి ఇతర అవసరాలకు కోసం వినియోగిస్తామని వివరించారు. సహృదయులైన దాతలు, స్నేహితులు, బంధువులు ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహాయం అందచేసి, మున్ముందు తాము చేపట్టబోయే ఇలాంటి సేవా కార్యక్రమాల నిర్వహణకు తమ వంతు సహకారం అందించాలని డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో జి.వెంకట్ రెడ్డి, డాక్టర్ హేమలత తదితరులు పాల్గొన్నారు.




# సంతోషిమానగర్‌లో కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ పరిధిలోని సంతోషిమానగర్ లో సోమవారం స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్ యాదవ్, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న సమస్యలను ఆమె అడిగి తెలుసు కున్నారు. తరచూ వరద ముంపుకి గురవుతున్న నాలా సమీప వీధులలోని సమస్యలను స్థానికులు, కార్పొరేటర్ దృష్టికి తీసుకుని వచ్చారు. దీనికి వెంటనే స్పందిం చిన కార్పొరేటర్ మాట్లాడుతూ..ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఇ మధురిమ, బీజేపీ సీనియర్ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్ , మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మణిదీప్‌కు కమండేషన్ అవార్డు



అమీర్ పేట,మేజర్ న్యూస్: నగరానికి చెందిన రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా యూత్ కన్వీనర్ మణిదీప్ కు ప్రశస్త గౌరవం దక్కింది. 2024లో వచ్చిన వరదల సమయంతోపాటు ఇతర అత్యవసర సమయాల్లో అతను ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపు లభించింది. అందుకు గుర్తుగా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా మణిదీప్ కమండేషన్ అవార్డును అందుకున్నారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ తనకు ఇంతటి గౌరవం దక్కడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేసేందుకు ప్రోత్సాహం లభించిందన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, సన్నిహితులు, బంధుమిత్రులు మణిదీప్ కు అభినందనలను తెలియజేశారు.

# గవర్నర్ అవార్డును అందుకున్న సంస్కృతి ఫౌండేషన్



సనత్ నగర్,మేజర్ న్యూస్: కల్చరల్ లీడర్షిప్ సెంటర్లతోపాటు ప్రభుత్వ విధానాలపై సాంస్కృతిక ప్రభావం వంటి అంశాలపై పరిశోధనల ద్వారా యువతను ప్రోత్సహిస్తున్న సంస్కృతి ఫౌండేషన్ తగిన గౌరవాన్ని దక్కించుకుంది. రిపబ్లిక్ డే సందర్భంగా గవర్నర్ అవార్డును అందుకుంది. ఫౌండేసన్ ఛైర్మన్ డాక్టర్ సి. ఉమామహేశ్వర రావు అవార్డును స్వీకరించారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ గవర్నరు చేతుల మీదుగా అవార్డు అందుకోవడం గౌరవప్రదంగా భావిస్తున్నామన్నారు. తమది భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను ప్రోత్సహించడానికి అంకితమైన రిజిస్టర్డ్ ట్రస్ట్ అని తెలిపారు. సంస్కృతి అనేది ప్రభుత్వ విధానాల్లో జాతీయ వనరుల కేంద్రంగా మారాలన్నది తమ లక్ష్యమన్నారు. పరిశోధన,విద్య,సంభాషణల ద్వారా భారతీయ సంస్కృతిని పరిరక్షించడం,ప్రోత్సహించడంపై దృష్టి పెడుతున్నామన్నారు. మేధావులను ప్రభుత్వ విధానాలు సాంస్కృతిక అంశాలపై పాల్గొనేలా చేయడం ద్వారా వైవిధ్యమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. భారతీయ విలువలు,సంప్రదాయాలను నిలబెట్టే వ్యక్తులను ప్రేరేపించడానికి ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. ఫౌండేషన్ తన లక్ష్యాలను చేరుకోవడానికి సాంస్కృతిక నాయకత్వ కేంద్రాల ద్వారా యువతపై, సంస్కృతీ అధ్యాయ కేంద్రం ద్వారా మేధావులపై దృష్టి పెడుతోందని స్పష్టం చేశారు. సంస్కృతీ ఫౌండేషన్ కార్యక్రమాలు సంప్రదాయ విలువలను సమకాలీన సమాజ అవసరాలతో సమర్థవంతంగా మిళితం చేస్తాయని వెల్లడించారు.

# ప్రపంచ పికిల్‌బాల్ లీగ్‌లో హైదరాబాద్ సూపర్ స్టార్స్ విజయం




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రపంచ పికిల్‌బాల్ లీగ్‌లో హైదరాబాద్ సూపర్ స్టార్స్ 4-1 తేడాతో పూణే యునైటెడ్‌పై విజయం సాధించింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో పూణే ఓటమి చెందినప్పటికి వన్షిక్ కపాడియా గొప్ప ఆట తీరును ప్రదర్శించారు. ఈ మ్యాచ్‌లో పురుషుల సింగిల్స్‌లో పూణే యునైటెడ్‌కు చెందిన విలియం సోబెక్, హైదరాబాద్ తరపున మ్యాక్స్ ఫ్రీమాన్ తలపడ్డారు. సోబెక్ 2-9 తేడాతో వెనుకబడి ఉన్నప్పటికి, అద్భుత ఫోర్హ్యాండ్‌తో స్కోర్‌ను 9-9కి సమం చేశారు. కానీ ఫ్రీమాన్ స్థిరమైన ఫోర్హ్యాండ్లు, మెస్మరైజింగ్ స్ట్రోక్ ప్లే ద్వారా 22-17తో విజయాన్ని సొంతం చేసుకొని హైదరాబాద్‌కు తొలి లీడును అందించారు.

## - ఉత్కంఠభరిత పోరులో పూణే యునైటెడ్ ఓటమి

మహిళల డబుల్స్‌లో హైదరాబాద్ జంట ఆధిపత్యం ప్రదర్శించి, 12-4 తేడాతో సులువుగా గెలిచారు. ఈ విజయంతో మ్యాచ్ 1-1 స్కోర్‌కు చేరుకుంది. పరుషుల డబుల్స్ మ్యాచ్ వన్షిక్ కపాడియా, లూయిస్ లావిల్ (పూణే), మ్యాక్స్ ఫ్రీమాన్, బెన్ కాస్టన్ (హైదరాబాద్) మధ్య ఉత్కంఠభరితంగా సాగింది. పూణే 8-2 తేడాతో ముందంజలో ఉన్నప్పటికి హైదరాబాద్ పట్టు సాధించి 10-10కి స్కోర్ సమం చేసింది. కానీ చివరికి పూణే 11-10తో గెలిచి, 2-1 తేడాతో తిరిగి ఆధిక్యంలోకి వెళ్లింది.మహిళల సింగిల్స్ మ్యాచ్ వేగం, ఉత్కంఠతో సాగింది. పూణే తరపున మోలీ క్నాగ్స్, హైదరాబాద్ తరపున కారోలినా ఒవ్సారెక్ తలపడ్డారు. క్నాగ్స్‌కు వైద్య విరామం అవసరం కావడంతో మ్యాచ్ మధ్యలోనే ముగిసింది. దీంతో హైదరాబాద్ విజయాన్ని సొంతం చేసుకొని మ్యాచ్‌ను 2-2 స్కోర్‌కు సమం చేసింది. మిక్స్‌డ్ డబుల్స్ లో పూణే తరపున వన్షిక్ కపాడియా బ్రూక్ రెవ్యూల్టాతో జతకట్టి, హైదరాబాద్ తరపున రాస్ విటేకర్, అవా కవాటియోతో తలపడ్డారు. వన్షిక్ అద్భుత ప్రదర్శన చేయడం చేసినప్పటికి హైదరాబాద్ జంట 13-9 తేడాతో విజయం సాధించి 3-2 తేడాతో మ్యాచ్‌ను గెలిచింది. హైదరాబాద్ సూపర్ స్టార్స్ తమ కోచ్ జానీ నాయకత్వంలో సీజన్‌లో తమ మొదటి విజయాన్ని సాధించారు.

# రాజ్యాంగాన్ని అన్నివర్గాలు రక్షించు కోవాలి

**ముదిరాజ్ మహాసభ, వ్యవస్థాపక అధ్యక్షులు. మాజీ ఎం ఎల్ సి. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్.**



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : రాజ్యాంగాన్ని అన్నివర్గాలు కాపాడుకుంటేనే బీసీ, ఎస్సి, ఎస్టీ వర్గాలు సమాజంలో మనన కొనసాగుతుందని, ప్రశ్నించే హక్కులు కలిగి ఉంటామని కాసాని గుర్తు చేశారు. నగరం లోని ముదిరాజ్ సంఘ భవనాలను బీజేపీ. ఓబీసీ, మేధావుల ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్, ప్రొఫెసర్.యుద్ధవీర్. కట్ట తో కలిసి, సందర్శిస్తూ భారత రాజ్యాంగ దినోచ్చ వాన్ని పురస్కరించుకుని ఆయా ప్రదేశాల్లో జాతీయ జండా ఎగురవేశారు. ఒక దేశంలో అసమానతలు లేకుండా పోవాలంటే రాజ్యాంగం, దేశం పై గౌరవం ఉంటేనే సాధ్యమవుతుందని యుద్ధవీర్ గుర్తు చేశారు కార్యక్రమం లో పార్టీ శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశంలో మొట్టమొదటి లిథియం రిఫైనరీని స్థాపించనున్న వర్ధాన్ లిథియం ప్రైవేట్ లిమిటెడ్

హైదరాబాద్ / మేజర్ న్యూస్ : భారతదేశం తన ఎనర్జీ మరియు పరిశ్రమ రంగాలలో ఒక విప్లవాత్మక అడుగు వేయబోతోంది. మహారాష్ట్రలోని నాగపూర్‌లో అదనపు బుటిబోరిలో దేశంలోని మొదటి లిథియం రిఫైనరీ మరియు బ్యాటరీ తయారీ ఫ్యాక్టరీ నిర్మించబడనుంది. ఈ అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్ట్ కోసం రూ. 42,532 కోట్ల భారీ పెట్టుబడి పెట్టబడుతుంది, ఇది భారతదేశం యొక్క ఎనర్జీ వనరులపై ఆధారపడటాన్ని తగ్గించి, గ్లోబల్ స్థాయిలో దేశం యొక్క స్థానాన్ని బలపరుస్తుంది.

సునీల్ జోషి (చైర్మన్) మరియు వేదాంశ్ జోషి (మ్యానేజింగ్ డైరెక్టర్) ఈ ఆత్మవిశ్వాస భరితమైన ప్రాజెక్ట్‌ను ప్రకటిస్తూ గర్వంగా ఉన్నారు, ఇది భారతదేశానికి ఒక చారిత్రాత్మక మైలురాయి అవుతుంది.

500 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడుతున్న ఈ ఫ్యాక్టరీ, లిథియం దిగుమతులపై ఆధారపడే పరిస్థితిని తగ్గించడానికి మరియు దేశీయంగా ఒక బలమైన సరఫరా గొలుసును అభివృద్ధి చేయడానికి ఉద్దేశించబడింది. ఈ ఫ్యాక్టరీ, ప్రతి సంవత్సరం 60,000 టన్నుల లిథియంను శుద్ధి చేయగల సామర్థ్యంతో పాటు 20 %+ఔష్ర% బ్యాటరీలను ఉత్పత్తి చేసే సాంకేతికతతో రూపొందించబడుతుంది. ఇది భారతదేశ వాహనాలకు, ఇండస్ట్రీలకు, మరియు ఇళ్లకు అవసరమైన శక్తిని సమకూరుస్తుంది. 'మేక్ ఇన్ ఇండియా'కు గేమ్-చేంజర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి దూరదర్శి పథకం 'మేక్ ఇన్ ఇండియా'తో అనుసంధానమై, ఈ ప్రాజెక్ట్ భారతదేశం యొక్క ఆత్మనిర్భరత లక్ష్యాలను మరింత బలోపేతం చేస్తుంది. వర్ధాన్ లిథియం యొక్క ఆధునిక ఫ్యాక్టరీ భారతదేశం లో పెరుగుతున్న లిథియం ఆధారిత ఉత్పత్తుల డిమాండును తీర్చడమే కాకుండా, స్వచ్ఛమైన ఎనర్జీ పరిష్కారాలలో ప్రపంచ స్థాయి నాయకత్వాన్ని సాధిస్తుంది. ప్రపంచ స్థాయి టెక్నాలజీతో గ్లోబల్ ప్రమాణాలు అమెరికా మరియు యూరప్‌లోని ప్రఖ్యాత టెక్నాలజీ భాగస్వాములతో కలిసి వర్ధాన్ లిథియం తన ఉత్పత్తులు అంతర్జాతీయ ప్రమాణాలను పాటించేలా తయారు చేస్తుంది. ప్రాజెక్టు వెనుక ఉన్న దూరదృష్టి నాయకత్వం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ విప్లవాత్మక ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించారు. ఆయన దూరదృష్టి మరియు కార్యనిర్వాహక నాయకత్వం మహారాష్ట్రకు లిథియం రిఫైనరీ మరియు బ్యాటరీ తయారీ పరిశ్రమను అందించింది. ఈ ఒప్పందం స్విట్జర్లాండ్‌లోని డావోస్‌లో



సంతకం చేయబడింది, ఇది మహారాష్ట్ర పరిశ్రమల మేటుతనాన్ని మరియు గ్లోబల్ సహకారంలో రాష్ట్రం ప్రాధాన్యాన్ని సూచిస్తుంది.

భారతదేశం యొక్క ఎనర్జీ పరిపాలనలో మార్పు వర్ధాన్ లిథియం ప్రాజెక్ట్, స్వదేశీ లిథియం శుద్ధి సామర్థ్యాన్ని అందించడంతో భారతదేశం యొక్క ఎనర్జీ విభాగంలో ఒక గణనీయమైన మార్పును తీసుకురాబోతుంది. ప్రపంచవ్యాప్తంగా లిథియం-ఆయన్ బ్యాటరీల డిమాండ్ వేగంగా పెరుగుతుండగా, ఈ ప్రాజెక్ట్ ఎలక్ట్రిక్ వాహనాలు మరియు పునరుత్పత్తి చేయగల ఎనర్జీ నిల్వ పరిష్కారాలకు మద్దతు ఇస్తుంది. ఆర్థిక మరియు సామాజిక ప్రభావం ఈ మెగా ఫ్యాక్టరీ స్థాపన ద్వారా వేలాది ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చి, ఆ ప్రాంతంలోని సామాజిక-ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. ప్రాజెక్ట్ యొక్క విస్తృత స్థాయి ఇతర అనుబంధ పరిశ్రమలను ఆకర్షిస్తుంది, ఇది మహారాష్ట్రలో శక్తివంతమైన స్వచ్ఛమైన ఎనర్జీ ఉత్పత్తి పర్యావరణ వ్యవస్థను నిర్మించేందుకు దోహదపడుతుంది. ముగింపు వర్ధాన్ లిథియం (%×%) ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ భారతదేశం యొక్క గ్లోబల్ ఎనర్జీ విప్లవంలో నాయకత్వం వహించాలనే ఆశయానికి నిదర్శనం. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించడానికి, మరియు దేశీయ ఉత్పత్తికి మద్దతు ఇవ్వడానికి ఈ ప్రాజెక్ట్ సహకరించబోతోంది. ఇది భారతదేశానికి ఎనర్జీ స్వావలంబన సాధించడంలో మరియు ప్రపంచ వాతావరణ మార్పు వ్యతిరేకంగా పోరాటంలో ఒక ప్రముఖ పాత్ర పోషించబోతోంది.

# పేదలకు అండగా బీజేపీ పోరాటాలు

**బిజెపి రాజేష్ నాయర్, కార్పొరేటర్ దీపిక, ఆచార్య యుద్ధవీర్**



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : పేదలకు అండగా బారతీయ జనతా పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, బిజెపి సంయుక్త కార్యదర్శి, రాజేష్ నాయర్, కార్పొరేటర్ దీపిక, బిజెపి ఓబీసీ మేధావులు పోరం రాష్ట్ర కన్వీనర్, ఆచార్య. యుద్ధవీర్ కట్ట స్పష్టం చేశారు. సామాజిక రరుగ్మతలను రూపుమాపడమే బీజేపీ లక్ష్యం అన్నారు. ఈసదర్బంగా స్థానిక వై జంక్షన్ వద్ద వారు త్రివర్ణ పాతాకాన్ని ఆవిష్కరించారు. అర్హులు అయిన అందరికి పక్కా ఇళ్ళు ప్రభుత్వం తో పోరాడి సాధిస్థామన్నారు.

# రాజ్యాంగ ఫలాలు ప్రతి పౌరుడికి అందాలి

**బిజెపి కన్వీనర్, నాగేశ్వర్ రెడ్డి, ఆచార్య. యుద్ధవీర్**



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : రాజ్యాంగ ఫలాలు దేశం లోని ప్రతి పౌరునికి అందించడమే లక్ష్యం గా కేంద్రం లోని మోడీ ప్రభుత్వం కృషి చేస్తోందని సికింద్రాబాద్ , బీజేపీ. కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి. బీజేపీ. ఓబీసీ, మేధావుల ఫోరం, రాష్ట్ర కన్వీనర్. ఆచార్య, యుద్ధవీర్ కట్ట స్పష్టం చేశారు. ఘణతంత్ర దినోచ్చవాన్ని పురస్కరించుకొని నగరం లోని పలు డివిజన్ లల్లో మువ్వన్నెల జండాను వారు ఆవిషరించారు. రాజ్యాగాన్ని,దేశాన్ని ప్రేమించలేని వ్యక్తులు సమాజంలో జీవించడానికి అనర్హులకిందే వొస్తరన్నారు. కార్యక్రమం లో మహిళలు. కార్యకర్త లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాటలు మధురం...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శ్రీ సుస్వరాల సంస్థ ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో సినీ సంగీత విభావరి జరిగింది.మూర్తీ శ్రీరాం బీకాశీమ్ పాషాబీ అరుణబీవిద్యాసాగర్‌బీ అర్చన రాజ్యలక్ష్మి పద్మావతిబీ సోమయాజులు..పాటలు సమ్మోహనంగా పాడి అలరించారు.

కళాంజలి కళా పరిషత్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి జరిగింది.ప్రముఖ గాయకుడు రవిమన్యు పాటలను మధురంగా ఆలపించారు.సింగర్ నారాయణ ను రవిమన్యు ఆత్మీయంగా సత్కరించారు.త్యాగరాయ గానసభలో జరిగినఈ వేడుకలోవేణు: రామ లక్ష్మి పాల్గొన్నారు.గాంధీ పుట్టిన దేశమా ఇదిబీ రానని అంటావుబీ శ్రీమతి గారికితీరని వేళవాడిన పూలే వికసించెనె...పాటలను రవిమన్యు ఆలపించారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్






మౌలాలి డివిజన్ పరిధిలోని చందాబాగ్ కాలనీ ప్రెసిడెంట్ మద్దూరి దుర్గేష్ అధ్యర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వంశీ ముదిరాజ్, సత్య నారాయణ,ఎండి వాజీద్, అబ్బ య్య, ఆదినారాయణ,శ్రీహరి నర్సింహా, యాసిన్,జంగయ్య, బి.స్వామి, రాజేందర్, బి.సురేష్, వి.సురేష్, మదన్, బాలస్వామి, రాంరాజ్ శ్రీధర్, మునీర్, అమ్మా, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. -(మల్కాజిగిరి, మేజర్ న్యూస్)

# నిలోఫర్‌లో చిన్నారులకోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన ఆల్ ఇండియా చిన్నారుల డాక్టర్ల సంఘం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ నిలోఫర్ ఆసుపత్రిలో ఆల్ ఇండియా చిన్న పిల్లల డాక్టర్ల సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని "రక్తదాన శిబిరం"ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రవికుమార్ పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తి నిర్భయంగా మూడు నెలలకు ఒకసారి రక్తం ఇవ్వవచ్చని,దీనివల్ల రక్తం ఇచ్చిన వ్యక్తి ఆరోగ్యవంతంగా ఉంటాడని ఆయన చెప్పారు. ఫూర్ ప్రొఫెషనల్ అయితే ఆహారంకూడా బాగా తీసుకుంటూ రక్తం అధికంగా ఉంటే నెల రోజుల్లోకూడ ఇవ్వవచ్చని,దీనివల్ల ఏలాంటి ఆపాయంలేదన్నారు. తమ ఆసుపత్రిలో దాతలు ఇచ్చే రక్తం ప్రతి చిన్నారులకు అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని,దాతలు ఇచ్చిన రక్తంవల్ల చిన్నారులకు పునర్ జన్మను ప్రసాదించినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. అన్ని దానాల్లో రక్తదానంకూడ ఎంతో గొప్పదని,ప్రతి మనిషి కనీసం ఆరు నెలలకు ఒకసారైనా రక్తదానం చేయడంవల్ల ఆ వ్యక్తి ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు. తమ ఆసుపత్రికి అత్యవసరంగా సుదూర ప్రాంతాలనుంచి చిన్నారులను వైద్య చికిత్సకోసం తీసుకువస్తుంటారని,వారికి తప్పని సరిగ్గా రక్తం ఏక్కించవల్సి వస్తోందని,ఆలాంటపుడు దాతలు ఇచ్చిన రక్తం ఎంతో ఉపయోగ పడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్.ఎం.ఓ .లు,ప్రొఫెసర్లు,వైద్య నిపుణులు,డాక్టర్లు, సిబ్బంది,రక్తదాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రవికుమార్ ప్రత్యేకంగా వారందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# తెలంగాణ స్టేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్

## కార్యాధ్యక్షులుగా వి. సమ్మయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీధర్‌రెడ్డి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమధ్యప్రదేశ్ భోపాల్‌లో ఈనెల 25,26 వ తేదీలలో జాతీయ ఆషిం దత్త అధ్యక్షతన జరిగిన జాతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో తెలంగాణ నుంచి 5 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు దేశంలోని అన్ని రాష్ట్రాలలో రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, 20 లక్షల ప్రమాద భీమా డ్రైవర్ల కుటుంబాలకు వైద్య సౌకర్యం, పిల్లలకు ఉచిత విద్య, వాహనాల ఇన్సూరెన్స్ 50 శాతం తగ్గించాలని, జాతీయ రహదారులపై విశ్రాంతి గృహాలు, వైద్య సౌకర్యం, సబ్సిడీ క్యాంటీన్లు, నిర్వహణ అమలు విషయాలలో తీర్మాణాలు చేయడం జరిగింది. తెలంగాణ స్టేట్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ కార్యాదక్షులుగా వి. సమ్మయ్యయాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీ.ధర్‌రెడ్డిలను ముగింపు సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి ప్రకటించారు. ఈ సందర్భంగా సమ్మయ్య, శ్రీధర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఏప్రిల్ 12, 13 తేదీలలో హైదరాబాద్ నగరంలో బిపిటియం అఖిల భారత మహాసభలు జరగనున్నాయని వీటిని జయప్రదం చేయడానికి అందరు సహకరించాలన్నారు. రాష్ట్రస్థాయిలో ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తామని సమ్మయ్య, శ్రీధర్‌రెడ్డిలు తెలిపారు.

# ఆల్వాల్ సర్కిల్ ఉప కమిషనర్‌కు నార్త్ అల్వాల్ సమస్యలపై నాసా ప్రతినిధుల వినతి



ఆల్వాల్, మేజర్ న్యూస్ :: అల్వాల్ డీసీ గారితో ప్రజావాణి కార్యక్రమంలో నార్త్ అల్వాల్ అసోసియేషన్స్ (నాసా) ప్రతినిధులు సమావేశమయ్యారు. నార్త్ అల్వాల్లోని 20 కాలనీల సమస్యలను వినతి పత్రం రూపంలో డీసీ అందజేశారు. ప్రధానంగా 1. ఐజీ స్టాచ్యూ సర్కిల్ డెవలప్మెంట్, ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ఐజీ సర్కిల్ వద్ద అభివృఎద్ది పనులు చేపట్టాలని, 2. హైటెన్షన్ లైన్ రోడ్ డెవలప్మెంట్ వి.బి.ఆర్ నుండి పంచశీల వరకు రోడ్డును అభివృఎద్ది చేయడం, ట్రాఫిక్ సమస్యలను సరిచేయడం పై,3. లయోలా కాలేజ్ రోడ్ విస్తరణ ఇందిరాగాంధీ విగ్రహ కూడలి నుండి లయోలా కాలేజ్ వరకు రోడ్డు విస్తరణ పనులు తక్షణమే చేపట్టాలని. 4. రోడ్డు ఆక్రమాణల తొలగింపు: రోడ్లపై ఉన్న అక్రమ ఆక్రమణలను తొలగించాల అంశాలపై చర్చించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాసా ప్రతినిధులు వి.మహేందర్ రెడ్డి, జి.మహేందర్ రెడ్డి, వి.భూపాల్ రెడ్డి, కె.నర్సింగరావు, ఐ.మల్లారెడ్డి, శ్రీనివాస్ రావు, బుచ్చిరెడ్డి, విట్టల్, ఇంద్రారెడ్డి, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రావు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్య దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన టిఎన్‌జిఒ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుస్సేనీ

## శ్రీ సాయి నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(జనవరి 27) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు శ్రీ సాయి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. కమిటి అధ్యక్షులుగా కామిశెట్టి రమేష్, ఉపాధ్యక్షులుగా మునగపాటి మురళి,జనరల్ సెక్రెటరి తన్నీరు నాగేశ్వరరావు (టి. మమత ), కోశాధికారి కోట్ల కీర్తి చంద్రశేఖర్ రెడ్డి, సెక్రటరిగా కె. కేశవులను ఎన్నుకున్నారు.అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులను కూడా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా వి.భరత్, ఎస్.ప్రభావతి, ఉపాధ్యక్షులుగా నవీన్ రెడ్డి, శ్రీశైలం, జనరల్ సెక్రటరీగా రాంప్రకాష్, సెక్రటరీలుగా సాయి, దీక్షిత్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సాయి నగర్ కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారిగా జె. శ్రీనివాస్‌రావుకి అభినందనలు



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 27)ః మణికొండ మున్సి పల్ లోని మున్సిపల్ కార్యాలయం ప్రత్యేక అధికారిగా జె. శ్రీని వాస్‌రావు నియమితులు కావడంతో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి అధికారిని సన్మానించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సి.బీరప్ప, కె. శ్రీనివాస్‌రెడ్డి, బి. రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ రెడ్డి పౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ...



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 27)ః మణికొండ మున్సిపల్‌లోని నూతన సంవత్సరం 2025 ను పురస్కరించుకొని మణికొండ రెడ్డి పౌండేషన్ ఆద్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిధిలుగా కొండకల్ నరేంద ర్‌రెడ్డి, కొండకల్ రామక్రిష్ణారెడ్డి, బొమ్ము ఉపేంద్రనాద్‌రెడ్డి, బి. సురేష్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్‌ఎప్ అధ్యక్షులు కూచికుల్ల నరేందర్‌రెడ్డి, కార్యదర్శి కందాడ శ్రీకాంత్‌రెడ్డి, కోశాధికారి ఏ. శ్రీపతిరెడ్డి, మెంబర్స్ ఎస్. రామసుబ్బారెడ్డి, కె. శరత్‌రెడ్డి, ఉంద్యాల బాల్‌రెడ్డి, కె. రామ్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వెంకట్ రమణ రెడ్డి, కిషన్‌రెడ్డి, బ్రహ్మరెడ్డి, ఏ. కృపాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సుభాష్‌చంద్రారెడ్డి, యన్. నారాయణరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, గణేష్ఎడ్డి, స్వాతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు భోజన ప్లేట్స్ అందజేత



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 27)ః చేవెళ్లలోని శ్రీకృష్ణ జ్యువెలర్స్ యజమాని అవుసుల ప్రేమ్‌కుమార్‌చారి తన పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. తనవంతు సహకారంగా చేవెళ్లలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు భోజనం చేసేందుకు ప్లేట్, గ్లాస్‌లను అందించారు. ప్రస్తుత సమాజంలో విద్యాఉంటేనే ఏదైనా సాధ్యమవుతుందని, ప్రతి విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు చిన్న సహకారం అందించడం పూర్వజన్మసుకృతమన్నారు. ఈ అవకాశం కల్పించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శెట్టిపల్లి శ్రీశ్రీ అలర్ మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 27 ) ఆమనగల్లు మండలంలోని శెట్టిపల్లి గ్రామంలో శ్రీ శ్రీ అల్లర్ మేల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వచ్చే నెల ఫిబ్రవరి 2 - 2 - 25 నుంచి 6 - 2 - 25 తేదీ వరకు ఐదు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ సోమవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాస గృహంలో శెట్టిపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం ఆలయ కమిటీ సమస్త భక్త బృందం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా నాలుగవ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను యువకులకు వచ్చేనెల ఫిబ్రవరి 3, 4, 5 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని టోర్నమెంట్ ప్రారంభానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఆహ్వానించినట్లు శెట్టిపల్లి మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం తెలిపారు. ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో ఆలయ చైర్మన్ శ్రీనివాస్. గ్రామస్తులు. బుచ్చయ్య .జంగయ్య గౌడ్ రవి. నరేష్ .వంశీ .వెంకటేష్ జంగా చారి .తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా అవార్డును అందుకున్న ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగి అనూప్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లాకు చెందిన పలువురు అధికారులు, ఉద్యోగ సిబ్బంది,ఆవుట్ సోర్సింగ్ సిబ్బంది తమకు అప్పగించిన విధులను ఎంతో సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందుకుగాను, ప్రత్యేకంగా ఉత్తమ ఉద్యోగిగా ప్రత్యేకంగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అందులో భాగంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఆసరా పింఛన్లు,వికలాంగుల పింఛన్లకు సంబంధించిన విభాగంలో విధులు నిర్వహిస్తున్న అనూప్‌రెడ్డి,ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## ఇద్దరు కబ్జాదారులు బైండోవర్



జవహర్ నగర్, మేజర్ న్యూస్ః ప్రభుత్వ భూములల్లో అక్రమ నిర్మాణాలు చేస్తున్న ఇద్దరిని కాప్ర మండల తహశీల్దార్ టి సుచరిత ఎదుట బైండోవర్ చేసినట్లు జవహర్‌నగర్ పోలీసులు సోమవారం ఓప్రకటనలో పేర్కొన్నారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 702లోని స్థలాన్ని స్టెడియానికి అలాట్ చేసిన భూమిలో భూకబ్జాదారులైన రామ్‌నాయక్, శేఖర్ అనే ఇద్దరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేశారని, కూల్చివేతలకు వచ్చిన రెవెన్యూఅధికారులను అడ్డుకుని విధులకు అటంకం కలిగించినందుకు వారిపై జనవరి 17వ తేదిన తాహసిల్దార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, సోమవారం ఉదయం వారిని అదుపులోకి తీసుకుని తాహశీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

## బేగంబజార్ భూలక్ష్మీమాత చౌరస్తావద్దగల మహారాణాప్రతాప్ విగ్రహంవద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని బేగంబజార్ భూలక్ష్మి మాతా దేవాలయం చౌరస్తావద్దగల మహరాణాప్రతాప్ విగ్రహంవద్ద మహరాణాప్రతాప్ జాగృతి మంచ్ వ్యవస్థాపకులు ఠాకూర్ సురేందర్‌సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ హృదయ్‌నాథ్‌సింగ్ పాల్గొని జాతీయ జెండాను ఏగురవేశారు. అనంతరం పలువురు ముఖ్య అతిథులు పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులందరిని ఠాకూర్ సురేందర్‌సింగ్ ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి,గణతంత్ర దినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలిపారు.

### చుడిజజార్ హూంటూవాడివద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జుమ్మెరాత్‌బజార్‌లోని హుంటూవాడి చౌరస్తావద్ద శ్రీవేంకటేశ్వర క్లీనిక్‌వద్ద ప్రముఖ సంఘ సేవకుడు డా. ప్రేమ్ ప్రకాశ్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ప్రేమ్‌ప్రకాష్,టి.డి.పి.సీనియర్ నేత కె.డి. దినేష్‌లు పాల్గొని జాతీయ జెండాను ఏగురవేశారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ గోపాల్‌రావు, శేఖర్, శారదా, రాంనారాయణ్ యాదవ్,ప్రద్యూమ్నవ్ మిశ్రా,ధీరజ్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ప్రేమ్ ప్రకాశ్ శర్మ ప్రత్యేకంగా ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించి,వారికి మిఠాయిలను అందజేసి, గణతంత్ర దినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు.

### ఇమాంపురా బల్దియా కమ్యూనిటీహాల్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జియాగూడ ఇమాంపురాలోని బల్దియా కమ్యూనిటీహాల్‌లో నవ భారత సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ పాల్గొని జాతీయ జెండాను ఏగురవేశారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు,నోట్‌బుక్స్,పెన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు జి. వినయ్‌కుమార్, వై.జస్వంత్‌కుమార్, ఎం.మహేష్‌బాబు,జి. బాలకిషన్, వై.ఏశ్వంత్ కుమార్, జి.మహేందర్,సి. నర్సింగ్‌రావు, ఎం.ప్రేమ్‌కుమార్, ఎం.సురేందర్, ఎం.దర్శన్,ఏ.గౌతమ్,ఎం. నరేష్,ఏ. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల విలువలను కాపాడండి

- బోర్ల వద్ద జర్నలిస్టుల పేర్లు చెప్పే వారిపై చర్యలు తీసుకోవాలి
- వత్తాసు పలుకుతున్న రెవిన్యూ సిబ్బందిపై దృష్టి పెట్టండి
- తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు
- మా దృష్టికి వస్తే కేసులు నమోదు చేస్తాం: తహసీల్దార్ స్వామి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జర్నలిస్టుల విలువలు దిగజార్చే విధంగా వ్యవహారిస్తున్న వారి పట్ల చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధి బృందం మండల తహసీల్దార్ కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సోమవారం కేపీహెచ్బీ కాలనీలోని మండల తహసిల్దార్ స్వామి నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులు మాట్లాడుతూ బోర్లు వేసే దగ్గర కొందరు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. జర్నలిస్టుల పేరుతో సామాన్యులను బెదిరించడమే కాకుండా ఉన్నతాధికారులకు కూడా ఫోన్లు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. ఇది సరైన చర్యలు కావనివారు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల పేరు చెప్పుకొని బెదిరింపులకు పాల్పడుతున్న వారికి కొందరు రెవెన్యూ సిబ్బంది కూడా వత్తాసు పలుకుతున్నారని ఫిర్యాదు చేశారు. సామాన్యులను ఇబ్బందుల గురిచేయడంలో జర్నలిస్టుల ముసుగులో ఉన్నవారికి వత్తాసు పలుకుతున్న రెవిన్యూ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నానాటికి దిగజారిపోతున్న జర్నలిస్టుల విలువలను కాపాడటంలో మండల మేజిస్ట్రేట్ గా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అడ్డదిడ్డంగా ఫోన్లు చేస్తూ ఇబ్బందుల గురి చేస్తున్న వారిపై కూడా కేసులు నమోదు చేయాలని కోరారు. ఇందుకు స్పందించిన తహసిల్దార్ స్వామి నాయక్ జర్నలిస్టుల సంఘాలు తీసుకుని నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కొందరు చేస్తున్న తప్పుడు పనుల తో నిజమైన జర్నలిస్టులకు విలువ లేకుండా పోతుందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. జర్నలిస్టులు అందరు కలిసి తీసుకున్న నిర్ణయం మంచి పరిణామాలకు దారి తీస్తుందన్నారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నటువంటి తమ సిబ్బంది పై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, సంఘం రాష్ట్ర నాయకులు దయసాగర్, నిమ్మల శ్రీనివాస్, లక్ష్మణ్ కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం ఏ కరీం, జర్నలిస్టుల సంఘం నాయకులు దామోదర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గంగరాజు, చంద్ర, సదా మహేష్, మాణిక్య రెడ్డి, నాగరాజు, హరిబాబు, సాగర్ రెడ్డి, హరి, పవన్, సోమిరెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం గుడిమల్కాపూర్ మార్కెట్ బాలాజీనగర్‌లోగల తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. విజయసాయి నాయీ,డా. రమేష్ నాయీ,కె.ప్రేమ్‌దాస్,రాష్ట్ర కార్యదర్శి దేశాయి సుదర్శన్ నాయీలు,కోడిచెర్ల రమేష్‌లు పాల్గొని జాతీయ జెండాను ఏగుర వేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నాయకులు గోవింద్ బక్ష్,శ్రీనివాస్ నాయీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అందరికి మిఠాయిలు పంచారు.

## మహీంద్రా యూనివర్శిటీలో అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రాములకు అడ్మిషన్లు ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్: మహీంద్రా యూనివర్శిటీలో 2025-26 విద్యా సంవత్సరానికి అండర్‌గ్రాడ్యుయేట్ ప్రోగ్రాములకు అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ యూనివర్శిటీ తన ఆరు పాఠశాలలలో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. ఏకోల్ సెంట్రాలే ఇంజినీరింగ్ స్కూల్, మేనేజ్‌మెంట్ స్కూల్, లా స్కూల్, డిజిటల్ మీడియా, కమ్యూనికేషన్ స్కూల్, డిజైన్ ఇన్నోవేషన్ స్కూల్, కొత్తగా ప్రారంభమైన హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ స్కూల్లో ఈ అడ్మిషన్లు జరగనున్నాయి. ప్రస్తుత ట్రెండ్స్‌కి అనుగుణంగా.. యూనివర్శిటీ కొత్త స్పెషలైజేషన్‌లను ప్రవేశపెట్టింది. వీటిలో బీబీఏ (ఎంట్రప్రెన్యూర్‌షిప్, ఫ్యామిలీ బిజినెస్ ప్రోగ్రాములు), బీఎస్సీ (హానర్స్) కలినరీ, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ ఉన్నాయి. ఈ ప్రోగ్రాములు విద్యార్థులను భవిష్యత్తుకు సిద్దంగా ఉన్న నాయకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అకడమిక్ ఎక్సలెన్స్, ప్రాక్టికల్ లెర్నింగ్, ఇండస్ట్రీ సంబంధిత అంశాలను సమ్మిళితం చేస్తాయి.

ఈ సందర్భంగా మహీంద్రా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ యాజులు మేదురి మాట్లాడుతూ ఇండస్ట్రీ ఎకోసిస్టమ్‌లో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు ప్రోగ్రాములు అందిస్తున్నామని తెలిపారు. గ్లోబల్ యూనివర్శిటీలతో మా భాగస్వామ్యాలు, ఇండస్ట్రీ పార్టనర్స్‌తో ఉన్న సంబంధాలు, విద్యార్థులు నైపుణ్యాలు, ఉద్యోగావకాశాలు, ఎంట్రప్రెన్యూర్‌షిప్‌లో పోటీ ప్రతిభను పొందేందుకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు.

ఎకోల్ సెంట్రల్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో అందుబాటులో ఉన్న అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ (సీఎస్‌ఈ), ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ ఇంజనీరింగ్ (ఈసీఎం), ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ), కంప్యూటేషన్, మ్యాథమెటిక్స్ (సీఎం) స్పెషలైజేషన్‌లు ఉన్నాయన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ (ఎంఈ), మెకాట్రానిక్స్ (ఎంటీ), సివిల్ ఇంజనీరింగ్ (సీఈ), నానో టెక్నాలజీ (ఎన్టీ), బయోటెక్నాలజీ (బీటీ), కంప్యూటేషనల్ బయాలజీ (సీబీ), ఏరోస్పేస్ (ఏరో), ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్ (ఈఎల్సీ), వీఎల్ఎస్ఐ డిజైన్




అండ్ టెక్నాలజీ (వీఎల్ఎస్ఐ) కలవన్నారు. ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లలో కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్, బయోటెక్నాలజీలో ఎంటెక్ ఉన్నాయని చెప్పారు. ఈ కోర్సులకు అర్హత ప్రమాణాలు జేఈఈ (మెయిన్) 2025 పరీక్ష అర్హత లేదా చెల్లుబాటు అయ్యే ఎస్ఏటీ స్కోర్ ఉండాలన్నారు.
స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ 2025-26 విద్యా సంవత్సరానికి అనేక ఇంటర్ డిసిప్లినరీ మూడు సంవత్సరాల బీబీఏ డిగ్రీ ప్రోగ్రామ్‌లను అందిస్తుందని తెలిపారు. వీటిలో అప్లైడ్ ఎకనామిక్స్ అండ్ ఫైనాన్స్, కంప్యూటేషనల్ బిజినెస్ అనలిటిక్స్, డిజిటల్ టెక్నాలజీస్‌లో బీబీఏ ఉన్నాయని చెప్పారు. స్కూల్ ఆఫ్ డిజిటల్ మీడియా అండ్ కమ్యూనికేషన్ జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్స్‌లో అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ కలదన్నారు. కంప్యూటేషన్, మీడియాలో బీ టెక్, బీజేఎంసీ కోసం అర్హత ప్రమాణాలలో ఏదైనా బోర్డు నుంచి 10౦2లో 80 శాతం లేదా సమానమైన గ్రేడ్ లేదా ఐబీ లేదా ఇతర ఆమోదించబడిన బోర్డుల నుంచి విద్యార్థులకు సమానమైన గ్రేడ్ ఉండాలన్నారు. ఇది కాకుండా చెల్లుబాటు అయ్యే ఎస్ఏటీ స్కోర్‌లతో ఉన్న దరఖాస్తుదారులు కూడా ప్రవేశానికి పరిగణించబడతారని తెలిపారు. బీటెక్ కోసం, మీడియా, కోర్సు కోసం అర్హత ప్రమాణాలు జేఈఈ (మెయిన్) 2025 పరీక్ష లేదా చెల్లుబాటు అయ్యే ఎస్ఏటీ స్కోర్‌ని కలిగి ఉండాలని తెలిపారు.

## సుల్తాన్‌బజార్ హాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సుల్తాన్‌బజార్‌లో హాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ బి.జె.పి. సీనియర్ నేత గోవింద్ రాఠి పాల్గొని జాతీయ జేండాను ఏగురవేశారు. ఈ కార్యక్రమంలో నేతలు మనోజ్ జైస్వాల్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రత్యేకంగా ముఖ్య అతిథులను శాలువాకప్పి ఘనంగా సత్కరించి, గణతంత్ర దినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలిపారు.

## సూర్య దినపత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన వాటర్‌వర్క్స్ డివిజన్ -4 జి.ఎం. మహ్మద్ జన్ షరీఫ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః "సూర్య"దిన పత్రిక నూతన సంవత్సర క్యాలండర్‌ను రెడ్‌హిల్స్‌లోని జల మండలి డివిజన్ -4 కార్యాలయంలో జనరల్ మేనేజర్ మహ్మద్ జన్ షరీఫ్ లాంఛనంగా క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జల మండలి డివిజన్ -4 కిందిస్థాయి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.